ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 19.02.2025 | సంపుటి : 11 సంచిక : 219 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం



## దేశంలో పెట్టుబడుల్లో

# హైదరాబాద్ టాప్



## ఢిల్లీని తలదన్నిన మన విశ్వనగరం

*హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండంటతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. పెరుగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు.*



- పెరుగుతున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులు
- హైదరాబాద్‌లో స్థిరపడుతున్న వివిధ ప్రాంతాల ప్రజలు
- గ్రామీణ ప్రాంత ప్రజలూ నగరబాట..పెరుగుతోన్న నగర జనసాంద్రత
- తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2024 నివేదిక గణంకాలు వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండంటతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు

మిగతా 2లో..

# మాది రైతు రాజ్యం

## కేసీఆర్ హయాంలో పండగలా వ్యవసాయం

### ఐఎఎస్‌లను అవమానించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

### ఆమనగల్ రైతు ధర్నాలో భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**కర్తాల్(ఆమనగల్)(జనంసాక్షి):**పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతు బంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతు బంధు పడుతుండే. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని

మిగతా 2లో..





## పంటల రక్షణకు

# మరో పథకం

### పంటల రక్షణకు సోలార్ ఫెన్సింగ్ స్కీం పెట్టే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం

### డ్రిప్, తుంపర సేద్య పరికరాలు అందించేందుకు సిద్ధం

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పనుంది. పంటల రక్షణ కోసం కొత్త స్కీం తీసుకురానుంది. దీంతో పాటు.. రైతుల అవసరాలకు సంబంధించిన పరికరాలను అందించే యోచనలో సర్కార్ ఉన్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అడవి జంతువులు, కోతుల నుండి పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీంను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అంతే కాకుండా.. పామాయిల్‌తో పాటు ఇతర పంటలకు డ్రిప్, తుంపర సేద్య పరికరాలను అవసరం మేరకు రైతులకు అందించాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో పాటు.. రాష్ట్ర అవసరాలు తీర్చే విధంగా కూరగాయల

మిగతా 2లో..

## కృష్ణా జలాల వాటాలో తెలంగాణకు

# అన్యాయం జరుగుతోంది

- కృష్ణాజలాలను ఏపీ అక్రమంగా తరలిస్తోంది
- దీనికి కేంద్రం అడ్డుకట్ట వేయాలి: మంత్రి ఉత్తమ్




**హైదరాబాద్(జనంసాక్షి):** కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఏపీ ప్రభుత్వం కృష్ణాజలాలను అక్రమంగా తరలిస్తోందని, కేంద్రం అడ్డుకోవాలన్నారు. జయపురలో కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదలశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్.. నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు.కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరారు. 55 కిలోమీటర్ల పొడవునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలని.. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. మూసీ వెంట ట్రంక్, సీవరేజ్ నెట్ వర్క్ కోసం రూ.4వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ.6వేల కోట్లు ఇవ్వాలని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకొని తెలంగాణకు న్యాయం చేయాలన్న ఉత్తమ్..

మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ కాలపరిమితి పొడిగింపు

మార్చి 10 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

2లో

### సైబర్ నేరాల అదుపులో

# సైబరాబాద్ పోలీసులు భేష్

### ఈ తరహా నేరాల నియంత్రణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### కట్టడికి ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేస్తాం

### 'షీల్డ్ 2025'లో కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** నేరాల శైలీ మారుతోంది, దానికి అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలం గాణలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశా మని ముఖ్యమంత్రి అన్నారు. సైబర్ నేరాల పరిష్కారం కోసం హెచ్ఐసిసిలో ఏర్పాటు చేసిన 'షీల్డ్ 2025'లో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల్లో కోల్పోయిన సొమ్మును తిరిగి తీసుకురావడంలో సైబరాబాద్ పోలీ సులు ముందంజలో ఉన్నారని

మిగతా 2లో..

## స్టార్టప్‌ల అభివృద్ధికి మరో ముందడుగు

### బ్రెజిల్ కు చెందిన గోయాస్ హబ్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం


**హైదరాబాద్(జనంసాక్షి):**స్టార్టప్‌ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసు కుంది. అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్,

మిగతా 2లో..




# ఉక్రెయిన్‌తో చర్చలకు పుతిన్ సై..

- జెలెన్‌స్కీతో భేటికి సమ్మతి తెలిపిన రష్యా అధ్యక్షుడు
- ఈ మేరకు ప్రకటించిన క్రెమ్లిన్
- అదే సమయంలో రష్యా అధినేతతో చర్చిస్తానన్న ట్రంప్
- ఇప్పటికే రియాద్ వేదికగా మొదలైన అమెరికా-రష్యా తొలివిడత చర్చలు



**మాస్కో(జనంసాక్షి):**ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపేందుకు పుతిన్ ఓకే చెప్పారు. అవసరం అనుకుంటే వీరి మధ్య చర్చలు ఉంటాయని క్రెమ్లిన్ వెల్లడించింది.అదే సమయంలో అధ్యక్షుడిగా జెలెన్‌స్కీ చట్టబద్ధతను ప్రశ్నించింది. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు మంగళవారం సౌదీ అరేబియా వేదికగా కీలక సంప్రదింపులు మొదలైన సంగతి తెలిసిందే. అమెరికా, రష్యా ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో తాజా స్పందన వచ్చింది 2022 నుంచి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. తాను అధికారంలోకి వస్తే ఆ యుద్ధాన్ని ఆపేస్తానని పలుమార్లు చెప్పిన డొనాల్డ్ ట్రంప్.. అధికారాన్ని చేపట్టిన వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టారు. దానిలో భాగంగానే అమెరికా-రష్యాలు ఏళ్ల తర్వాత తొలిసారి ఉక్రెయిన్ యుద్ధం ముగింపు

మిగతా 2లో..




## భారత్‌లో టెస్లా

# రయ్..రయ్..

### ఎలాన్‌మస్క్ కంపెనీ విద్యుత్ కార్ల ఎంట్రీకి మార్గం సుగమం

#### ఆ దిశగా సానుకూల సంకేతాలు.. రిక్రూట్‌మెంట్ ప్రారంభిస్తున్నట్లు వెల్లడి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత ఈవీ మార్కెట్‌లో ప్రవేశించాలని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న టెస్లా సంస్థ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో సిబ్బంది నియామకాలను ప్రారంభించింది. ఢిల్లీ, ముంబై నగరాల్లో వివిధ పోస్టుల్లో ఉద్యోగాల భర్తీ చేస్తున్నట్టు లింక్డ్ఇన్ వేదికగా ప్రకటించింది. దీంతో టెస్లా రాక ఖాయమైంది. ఇటీవలే ప్రధాని మోడీ, ఎలన్ మస్క్ మధ్య చర్చలు సాగాయి. తరవాత ఈ ప్రకటన

మిగతా 2లో..

### నూతన కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా

# జ్ఞానేశ్ కుమార్

### అర్ధరాత్రి దాటిన తరవాత రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆ యన తోపాటు ఎన్నికల కమిష నర్‌గా వివేక్‌జోషిని నియమించారు.

మిగతా 2లో..

## అర్ధరాత్రి వేళ నియామకాలా?

### సీఈసీ ఎంపికపై రాహుల్ విమర్శ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేశ్‌కుమార్ నియామకంపై లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ తీవ్ర

మిగతా 2లో..



### త్వరలోనే మహిళలకు

## అందుబాటులోకి క్యాన్సర్ టీకా

#### ఐదారు నెలల్లో వచ్చే అవకాశం

#### కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ ప్రకటన

**ఛత్రపతి శంభాజీనగర్ (జనంసాక్షి):** మహిళల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న క్యాన్సర్లను ఎదుర్కొనేందుకు ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి వస్తుందని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడించారు. ఈ టీకా వేసుకొనేందుకు 9 నుంచి 16 ఏళ్ల లోపు వయసు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. ఈ టీకాపై పరిశోధనలు దాదాపు పూర్తి కావొచ్చాయని.. ట్రయల్స్ కొనసాగుతున్నాయన్నారు. మంగళవారం ఆయన ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
19.02.2025



## మహాశివరాత్రి శివరాత్రి జాతరకు రండి

**సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ఫిబ్రవరి 18(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ,ఎమ్మెల్యే లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,ఆలయ అర్చకులు,అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను మంగళవారం 9అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు.ఆలయ విస్తరణ పనులపై సీఎం ఆరాతీస్తూ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో లాగా పనుల్లో జాప్యం చేయకుండా ఆలయ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాజన్న భక్తులు ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్నా రోడ్డు వెడల్పుకు సంబంధించి భూ సేకరణ కోసం నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు చేయాలిమహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భక్తులకు శీఘ్ర దర్శనం, క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీటి వసతి, చలువ పందిళ్ళు తదితర ఏర్పాట్లు ముమ్మరం చేసి రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించి మహాశివరాత్రి జాతర ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో కే వినోద్, ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్,అర్చకులు చంద్రగిరి శరత్, గోపన్న గారి చందు, మామిడిపల్లి శరత్,వెంకన్న తదితరులు ఉన్నారు.

## త్వరలోనే మహిళలకు అందుబాటులోకి క్యాన్సర్ టీకా

మీడియా సమావేశంలో మాట్లాడారు. 'దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. 30 ఏళ్లు పైబడిన మహిళలకు ఆసుపత్రులలో స్క్రీనింగ్ నిర్వహిస్తారు. ఈ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు డేకేర్ క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. క్యాన్సర్ చికిత్సకు వినియోగించే ఔషధాలపై కస్టమ్స్ సుంకాన్ని రద్దు చేశాం. అందుబాటులోకి రాబోయే ఈ టీకా రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లను నియంత్రిస్తుంది' అని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను ఆయుష్ సౌకర్యాలుగా మార్చడంపై విలేకర్లు ప్రశ్నించగా.. ఆసుపత్రులలో ఆయుష్ విభాగాలు ఉన్నాయని.. ప్రజలు ఈ సౌకర్యాలను పొందొచ్చన్నారు.

## వాక్ స్వాతంత్ర్యం సాకుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా?

**యూట్యూబర్ రణ్‌వీర్‌పై మండిపడ్డ సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**వివాదాస్పద యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. వాక్‌స్వాతంత్ర్యం పేరుతో సామాజిక కట్టుబాట్లను గాలికొదిలేసి నోటికొచ్చింది మాట్లాడతారా? అని మండిపడింది. 'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారంపై ప్రశ్నించిన తీరు పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అల్హాబాదియాపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు కావడంతో పాటు బెదిరింపులు వస్తుండటంతో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీంతో ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం అరెస్టు నుంచి అతడికి రక్షణ కల్పిస్తూ పలు ప్రశ్నలు సంధించడమే కాకుండా కీలక ఆదేశాలు జారీ చేసింది. యూట్యూబ్ షోలో అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు అతడి మెదడులో పేరుకుపోయిన మలినాన్ని బయటపెట్టాయి. ఇవి అతడి వక్రబుద్ధిని సూచిస్తున్నాయి. మేం ఎందుకు రక్షించాలి? వాక్ స్వాతంత్ర్యం పేరుతో సామాజిక నిబంధనలకు విరుద్ధంగా నోటికొచ్చింది మాట్లాడటానికి ఎవరికీ అనుమతి లేదు. సామాజిక విలువలంటే ఏమిటో, ఉన్న పరిమితులేంటో మీకు తెలుసా? సమాజానికి కొన్ని విలువలు ఉంటాయని పేర్కొంది

# సైబర్ నేరాల అదుపులో సైబరాబాద్ పోలీసులు భేష్



అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు గత ఏడాది 7 కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో ఉండే సొమ్మును దొంగలు దోచుకొనేవారు.. కానీ ఇప్పుడు ఏక్కడి నుంచి దోపిడి చేస్తున్నారో తెలుసు కోవడం కష్టంగా మారిపోయిందన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సిఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది.మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సిఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదు ర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం ను నియంత్రించడం లో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధిం చేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది.సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు.14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లను సీజ్ చేశామని.. అందులో రూ.183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామన్నారు

## స్టార్టప్‌ల అభివృద్ధికి మరో ముందడుగు

బ్రెజిల్ కు చెందిన గోయాస్ హబ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్,మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హెచ్ఐసీసీలో గో యాస్ హబ్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం టీ హబ్ ఫౌండేషన్ సీఈవో సుజిత్, బ్రెజిల్లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయి. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారం పంచుకుంటాయి. మార్కెట్ యాక్సెస్ తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై రెండు సంస్థలు కలిసి పని చేస్తాయి. మన దేశంతో పాటు బ్రెజిల్ స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం బలోపేతం చేయనుంది.

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం

పాలమూరు - రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతారామసాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పనులు కొనసాగుతోన్న సాగునీటి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు సమకూర్చాలని, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీతకు అయ్యే వ్యయాన్ని కేంద్రమే భరించాలని కోరారు. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి ఎన్డీఎస్ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన కార్యాచరణ సూచించాలని పేర్కొన్నారు.




## కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా జ్ఞానేశ్ కుమార్

అంతకుముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నూతన కమిటీ నియామకం చేస్తున్నదని, సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే వరకు ఓపిక పట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయినప్పటికీ నూతన సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గుచూపింది. 2029 జనవరి 26 వరకూ ఆయన సిఇసిగా కొనసాగనున్నారు. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. జ్ఞానేష్‌కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. అంతకుముందు ఆయన హోం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలోని సహకార, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖల కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌తోసహా అయోధ్య కేసుపై సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించిన విషయాలను చూసేందుకు హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి ఆయన నేతృత్వం వహించారు.

### అర్ధరాత్రి వేళ నియామకాలా?

విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుండగానే.. ప్రధాని మోదీ హోంమంత్రి అమిత్‌షా లు అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. 'తదుపరి ఎన్నికల కమిషనర్ ఎంపికకు కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాలకు అభ్యంతరాల నివేదికను అందించాం. కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం లేని స్వతంత్ర ఎన్నికల కమిషన్‌లో అత్యంత ప్రాథమిక అంశం ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను ఎంపిక చేసే ప్రక్రియ. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉల్లంఘిస్తూ.. అర్ధరాత్రి వేళ నూతన సీఈసీని ఎంపిక చేశారు. ఇది మన ఎన్నికల ప్రక్రియపై కోట్లాది ప్రజల్లోని ఆందోళనలను తీవ్రతరం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై సుప్రీంకోర్టులో 48 గంటల్లో విచారణ జరగనుంది. ఈ క్రమంలో మోదీ సర్కారు తీసుకున్న నిర్ణయం సరికాదు' అని రాహుల్ రాసుకొచ్చారు.భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేశ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి నియమితులయ్యారు. మోదీ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ (ఈసీ) పదవిని చేపట్టబోయే వ్యక్తుల పేర్లను ఖరారు చేసింది. ఈ కమిటీలో ప్రధాని మోదీతోపాటు కేంద్ర మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సభ్యులుగా ఉన్నారు. సీఈసీ, ఈసీ పదవులకు ఎంపిక చేసిన పేర్లను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేయగా ఆమె ఆమోదం తెలిపారు.కొత్త చట్టం ప్రకారం సీఈసీని నియమించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఈ నెల 19న విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు విచారణ ముగిసే వరకు కొత్త సీఈసీపై నిర్ణయాన్ని వాయిదావేయాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సూచించినట్లు సమాచారం.

## ఎస్సీ వర్గీకరణ.. ఏకసభ్య కమిషన్ కాలపరిమితిని పొడిగించిన ప్రభుత్వం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కాలపరిమితిని ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఎస్సీల వర్గీకరణపై అధ్యయనం చేసి సిఫార్సు చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్‌గా నవంబరు 11న బాధ్యతలు చేపట్టారు. సమగ్ర అధ్యయనం చేసి 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. జనవరి 10న అరవై రోజుల గడువు ముగియడంతో జనవరి 11 నుంచి ఫిబ్రవరి 10 వరకు పొడిగించారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇటీవలే నివేదిక సమర్పించింది. ఎస్సీ వర్గీకరణకు చట్టరూపం రావల్సి ఉండటంతోపాటు మరోవైపు పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పునఃపరిశీలించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో కమిషన్ కాలపరిమితిని మార్చి 10 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# దేశంలో పెట్టుబడుల్లో హైదరాబాద్ టాప్

18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు. అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. 2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

# భారత్‌లో టెస్లా రయ్..రయ్..

వెలువడింది. టెస్లా ప్రకటన ప్రకారం, సర్వీస్ టెక్నీషియన్, సలహాదారు పోస్టులు వంటి వాటికి ఢిల్లీ, ముంబై నగరాల్లో నియామకాలు చేపడుతోంది. మిగిలిన పోస్టులకు నియామకాలు ముంబైలో చేపడుతోంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత మోదీతో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టెస్లా భారత్‌లో నియామకాలు ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. టెస్లా సంస్థ కొన్నేళ్లుగా భారత విపణిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. 40 వేల డాలర్లకు పైబడిన ఖరీదైన కార్లపై భారత్ ఇప్పటివరకూ 110 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీని విధించింది. ఇటీవల దీన్ని 70 శాతానికి తగ్గించింది.భారత ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ చైనాతో పోలిస్తే చిన్నదే అయినా టెస్లాకు ప్రస్తుత పరిస్థితుల్లో కీలకంగా మారింది. భారత్‌లో గతేడాది లక్ష యూనిట్ల విద్యుత్ కార్లు విక్రయం కాగా చైనాలో ఈ సంఖ్య ఏకంగా 11 మిలియన్లు. అయితే, దశాబ్దం తరువాత తొలిసారిగా టెస్లా కార్ల అమ్మకాలు తగ్గాయి. దీనికి చెక్ పెట్టేందుకు భారత మార్కెట్‌లో ఎంట్రీకి టెస్లా ప్రయత్నిస్తోందని సమాచారం. ఇటీవల డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశం అనంతరం ప్రధాని మోదీ అమెరికాతో వాణిజ్యలోటుపై దృష్టి పెట్టేందుకు అంగీకరించారు. రక్షణ రంగ కొనుగోళ్ల పెంపు, ఎఫ్-35 యుద్ధ విమానాల డీల్ వంటివి తెరపైకి వచ్చాయి. ఇక ట్రంప్ కేబినెట్‌లో కీలకంగా మారిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. అయితే, మస్క్ వ్యక్తిగత హోదాలో మోదీని కలిశారా లేక అమెరికా ప్రభుత్వం తరుపున సమావేశమయ్యారా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు, ట్రంప్ ప్రభుత్వంలో మస్క్‌కు ప్రాధాన్యం పెరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ, ప్రభుత్వ అవసరాల మధ్య సరిహద్దు రేఖ చెరిగిపోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ఇటలీ ప్రభుత్వ కమ్యూనికేషన్ కోసం స్పేస్‌ఎక్స్ సేవలు వినియోగించు కునేందుకు చర్చలు జరుగుతున్నట్టు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. డొనాల్డ్ ట్రంప్‌తో ఇటలీ ప్రధాని సమావేశం అనంతరం ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

## పంటల రక్షణకు మరో పథకం

సాగు పెంపునకు పెరి అర్బన్ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. జూన్ మొదటి వారంలోపు రాష్ట్రంలో మరో ఆయిల్ పామ్ కర్మాగారం అందుబాటులోకి రానుందని.. మరో రెండు ఫ్యాక్టరీల నిర్మాణ పనులు ఆరంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే.. మెకడమియా పంట సాగుకు అవసరమైన పరిస్థితులను.. అనువైన ప్రాంతాలను అధ్యయనం చేయాల్సిందిగా ఉద్యానశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రగతి చూపని ఆయిల్ పామ్ కంపెనీలపై చర్యలు ఆరంభించాలని.. ఇప్పటికే విశ్వతేజ ఆయిల్ పామ్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం తాజాగా రైతు భరోసా నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. మొత్తం మూడు ఎకరాల వరకు సాగులో ఉన్న భూములకు రైతు భరోసా నిధులు జమ చేశారు. మొదటగా ఒక ఎకరం ఉన్నవారికి, మరోసారి రెండు ఎకరాలు ఉన్నవారికి, ఈనెల 12న మూడు ఎకరాల ఉన్న రైతుల అకౌంట్లో రైతు భరోసా నిధులను జమ చేసింది.

# ఉక్రెయిన్‌తో చర్చలకు పుతిన్ సై..

కోసం అధికారికంగా చర్చలు మొదలుపెట్టాయి. సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని దిర్షియా ప్యాలెస్ వేదికగా ఈ రెండు దేశాల విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లవ్రోవ్ పాల్గొన్నారు.అయితే వీటిలో ఉక్రెయిన్ ప్రతినిధులకు మాత్రం చోటుదక్కలేదు. "మేము లేకుండా మా గురించి జరిగిన ఒప్పందాలను గుర్తించం" అని జెలెన్‌స్కీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా.. ఈ శాంతి చర్చల్లో ట్రంప్-పుతిన్ నేరుగా సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. అయితే అది ఎప్పుడని మాత్రం తెలియరాలేదు. మరోపక్క పశ్చిమాసియా పర్యటనలో భాగంగా ఇప్పటికే యూఏఈ చేరుకొన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఈ శాంతి చర్చల్లో పాల్గొనే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. మాస్కో విషయంలో ట్రంప్ చూపుతోన్న సానుకూల వైఖరి పట్ల ఐరోపా, నాటో మిత్రపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. ఉక్రెయిన్‌తో తక్షణమే చర్చలు మొదలు పెట్టేందుకు పుతిన్ అంగీకరించారని ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. నాటో (ఔయా)లో ఉక్రెయిన్‌కు సభ్యత్వం ప్రాక్టికల్‌గా సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ పరిస్థితుల్లో యూరోపియన్ యూనియన్ సొంత సైన్యాన్ని తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్లు జెలెన్‌స్కీ ఇటీవల అన్నారు. ఉక్రెయిన్‌కు సాయం విషయంలో అమెరికా తన వైఖరిని మార్చుకున్న వేళ.. ఐరోపా సమాఖ్య అంతర్మథనం చేస్తోంది. ఉక్రెయిన్‌ను ఒంటరిని చేయడం సరికాదని భావిస్తున్న పలు ఈయూ దేశాలు.. కీవ్‌కు సైనిక సాయం అందించాలనే అభిప్రాయంపై సమాలోచనలు జరుపుతున్నాయి.

త్వరలోనే రష్యా అధినేత పుతిన్‌తో భేటీ

త్వరలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అవుతానని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. కొన్ని రోజుల్లో అమెరికా-రష్యా మధ్య సౌదీ అరేబియాలో ఉక్రెయిన్‌పై శాంతి చర్చలు జరగనున్నాయి. అయితే ఉక్రెయిన్ లేకుండానే ఈ చర్చలు చేపడతున్నారంటూ వస్తున్న విమర్శలపై ట్రంప్ స్పందించారు. యుద్ధాన్ని ముగించే ఏ చర్చల్లోనైనా జెలెన్‌స్కీ భాగస్వామి అవుతారని ట్రంప్ వివరణ ఇచ్చారు. అంతేకాదు.. చాలా తొందరలో రష్యా అధినేతతో తాను భేటీ కానున్నట్లు చెప్పారు. ఆయన ఎ÷-లోరెడాలోని డెటోనా రేసులో పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'కచ్చితమైన సమయం అనుకోలేదు.. కానీ, తొందర్లోనే జరుగుతుంది' అని విలేకర్లతో పేర్కొన్నారు. మరోవైపు అమెరికా-రష్యా చర్చలకు దూరంగా ఉన్న బ్రిటన్ భిన్నమైన ప్రకటన చేసింది. ఆ దేశ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ అవసరమైతే ఉక్రెయిన్‌లో తమ సేనలు బరిలోకి దిగుతాయని అన్నారు. ఐరోపా దేశాల అత్యవసర సమావేశానికి ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇది ఉక్రెయిన్ భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న మాత్రమే కాదు. ఐరోపా ఉనికికి కీలకమైంది. సుదీర్ఘకాలం కాలం పాటు ఉక్రెయిన్‌లో శాంతి, సురక్షితను కాపాడటం చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే శాంతిచర్చల దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగంలోకి దిగడం ఆసక్తి రేపుతోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇప్పటికే ఆయన ఫోన్లో మాట్లాడారు. ఉక్రెయిన్‌కు అమెరికా సాయం నిలిచిపోవడం వల్ల తలెత్తే పరిణామాలపై ఇప్పుడు ఈయూ దేశాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. యుద్ధ విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత తమ భద్రతకు ముప్పు తలెత్తవచ్చన్న ఆందోళన ఐరోపా దేశాల్లో ఉంది. రష్యా కన్ను తమపై పడే అవకాశం ఉందని అవి భావిస్తున్నాయి. చర్చలపై ట్రంప్ దృష్టిసారించగా ఇయు దేశాలు సోమవారం పారిస్‌లో అత్యవసరంగా సమావేశం కాబోతున్నాయి. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం యుఎఇకి చేరుకొన్నారు. భారీ మానవీయ సహాయ కార్యక్రమం నిమిత్తం తాను ఇక్కడికి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. రష్యాతో చర్చల కోసం సౌదీ అరేబియాకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్‌కోఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్‌వాల్ట్జ్ కూడా రియాద్‌కు ప్రయాణమయ్యారు. ఈసందర్భంగా రియాద్‌లోని కొందరు అధికారులు మాట్లాడుతూ ఈ చర్చలకు వేదిక కావడంతోపాటు.. మధ్యవర్తిత్వంలోను తమ దేశం కీలకపాత్ర పోషించనుందన్నారు.


# మాది రైతు రాజ్యం

జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్‌అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు ఢిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అవమానపరిచేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పచ్చకామెర్ల వానికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది. మీరు బ్యాగులతో దొరికారని అందరూ మీ లాగానే బ్లాక్‌మెయిల్ దందాలు చేస్తారని సెటిల్‌మెంట్లు, దందాలు చేస్తూ బతుకుతున్నారని అనుకోవడం తప్పు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మన దేశ ప్రజాస్వామ్యానికి వెన్నెముకలు అని కేటీఆర్ పేర్కొన్నారు. సివిల్ సర్వెంట్స్ అంటే.. కార్యాచరణ రూపొందించడంలో నిష్ణాతులు.. కానీ ఏసీలో ఉండి యాక్షన్ చేసే వారు కాదు. సీఎం రేవంత్ రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అవమానించేలా మాట్లాడారు. ఆ మాటలు అమర్యాదగా ఉన్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అధికార వ్యవస్థ ప్రతిష్టను నాశనం చేసేందుకు సీఎం రేవంత్ నిరంతరం చేస్తున్న ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
19 ఫిబ్రవరి 2025
తెలంగాణ

# అమెరికాను నమ్ముకొని బాగుపడ్డ దేశం లేదు

## - జెలెన్ స్కీ పశ్చాత్తాపం



అమెరికా ఉక్రెయిన్‌కి నాటో సభ్యత్వం కల్పిస్తామని హామీ ఇచ్చింది, కానీ రష్యా దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమీర్ జెలెన్ స్కీ రష్యా హెచ్చరికలను పట్టించుకోలేదు. ఫలితంగా రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ప్రారంభించింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచి, నాటో దేశాలు ఆర్థిక, సైనిక సహాయం అందించాయి. ఈ మద్దతుతోనే ఉక్రెయిన్ మూడు సంవత్సరాలు గా రష్యా దాడులను ఎదుర్కొంటూ పోరాడుతోంది. అయితే యుద్ధం కొనసా గుతుండగానే కీలక మార్పు చోటు చేసుకుందిబైడెన్ స్థానంలో డొనాల్డ్ ట్రంప్ వచ్చాడు. గతంలో ఉక్రెయిన్‌కు అండగా ఉంటామని చెప్పిన అమెరికా ఇప్పుడు వెనక్కి తగ్గింది. ట్రంప్, బైడెన్‌కి భిన్నంగా, రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్‌తో స్నేహం పెంచుకున్నాడు. అమెరికా మద్దతు లేకుండా ఉక్రెయిన్‌కి యుద్ధం కొనసాగించడం అసాధ్యం.

తన పదవిని చేపట్టిన వెంటనే ట్రంప్ పుతిన్‌తో 90 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడాడు. ఆ తర్వాత జెలెన్ స్కీ చేసిన వ్యాఖ్యల స్వరం ఆయన నొప్పిని స్పష్టంగా వెల్లడించిందిఅమెరికా ఉక్రెయిన్‌ను వదిలేసింది. ఫిబ్రవరి 24న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మూడేళ్లు పూర్తవుతోంది. ప్రారంభంలో చాలా మంది ఉక్రెయిన్ త్వరగా ఓడిపోతుందని భావించారు. కానీ అమెరికా, యూరప్ దేశాల మద్దతుతో ఉక్రెయిన్ గట్టిగా ఎదురు తిరిగింది. ఉక్రెయిన్ సైనికులు రష్యన్ నౌకలను నాశనం చేయడం, రష్యా ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి పొందడం వంటి విజయాలు సాధించారు. ఒక దశలో ఉక్రెయిన్ 1,500 చదరపు కిలోమీటర్ల రష్యా ఆక్రమిత భూమిని తిరిగి కైవసం చేసుకుంది. అయితే అదే సమయంలో రష్యా కూడా ఉక్రెయిన్ తూర్పు ప్రాంతాన్ని ఆక్రమించి డోన్బాస్, పోక్రోవ్స్ దిశగా ముందుకు సాగుతోంది. ఖెర్సన్, జాపొరిజియా, లుహాన్స్క్, డోనెట్స్క్ వంటి ప్రాంతాల్లో రష్యా పాలనను మరింత బలపరుస్తోంది.

రష్యా యుద్ధం ప్రారంభించిన తొలి ఆరు నెలల్లో 1,19,000 చదరపు కిలోమీటర్ల ఉక్రెయిన్ భూభాగాన్ని ఆక్రమించింది. క్రిమియాతో పాటు ఇతర ఆక్రమిత ప్రాంతాలను కలిపి చూస్తే మొత్తం 1,61,000 చదరపు కిలోమీటర్ల భూమి రష్యా ఆధీనంలోకి వెళ్లిందిఇది ఉక్రెయిన్ భూభాగంలో దాదాపు 27 శాతం. కానీ ఉక్రెయిన్ 74,443 చదరపు కిలోమీటర్ల భూమిని తిరిగి సాధించింది. అయినప్పటికీ ఇప్పటికీ 18 శాతం భూభాగం రష్యా చేతిలోనే ఉంది. ఈ యుద్ధంలో 6 లక్షల రష్యా సైనికులు మరణించారని ఉక్రెయిన్ చెబుతోంది. అసలు ప్రపంచంలోనే రెండో అగ్రశక్తిగా చెప్పుకునే రష్యా ఇంతవరకు ఉక్రెయిన్‌ను పూర్తిగా ఓడించలేకపోవడానికి ముఖ్య కారణంఅమెరికా, యూరప్ దేశాల సహాయం. ఇప్పటివరకు ఈ దేశాలు కలిపి ఉక్రెయిన్‌కు రూ. 25 లక్షల కోట్లకు పైగా సహాయం అందించాయి. అందులో అమెరికా ఒక్కటే రూ. 5.7 లక్షల కోట్లు ఇచ్చింది.

### ట్రంప్ రాకతో మారిన పరిస్థితి

జో బైడెన్ ఎన్నికల్లో ఓడిపోవడం ఉక్రెయిన్‌కు పెద్ద దెబ్బ. బైడెన్ హయాంలో ఉక్రెయిన్‌కు భారీ స్థాయిలో మిలిటరీ సహాయం అందింది. యాంటీ-ఎయిర్ క్రాఫ్ట్ మిసైల్స్, రాకెట్లు, ఏరియల్ బాంబులు, ఎఫ్-16 యుద్ధవిమానాలు వంటి ఆయుధాలను అమెరికా అందించింది. 2022 ఫిబ్రవరి 24 నుంచి 2025 జనవరి 9 వరకు అమెరికా ఉక్రెయిన్‌కు అందించిన మొత్తం సహాయం రూ. 5.7 లక్షల కోట్లు. పదవి నుంచి దిగిపోయే ముందు కూడా బైడెన్ ఉక్రెయిన్‌కు 500 మిలియన్ డాలర్ల ప్యాకేజీ మంజూరు చేశాడు. ఇంకా 2.25 బిలియన్ డాలర్లు రావాల్సి ఉంది.

కానీ ట్రంప్ వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ట్రంప్, పుతిన్‌తో ఫోన్‌లో గంటన్నర మాట్లాడిన తర్వాత చేసిన వ్యాఖ్యలు ఉక్రెయిన్‌కు తీవ్రమైన ముంపు తీసుకువచ్చాయి. ట్రంప్ ప్రకటనల ప్రకారం, నాటోలో ఉక్రెయిన్ చేరడం అసాధ్యం, రష్యా ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి పొందడం దాదాపు అసాధ్యం. అంతేకాదు, బైడెన్ తరహాలో మిలిటరీ సహాయం కొనసాగించాలంటే ఉక్రెయిన్ 500 బిలియన్ విలువైన ఖనిజ సంపదను అమెరికాకు అప్పగించాలని ట్రంప్ డిమాండ్ చేశాడు. జెలెన్ స్కీ దీనిని తిరస్కరించాడు. రక్షణ నిపుణుల అంచనా ప్రకారం, ట్రంప్ మద్దతు నిలిపివేస్తే ఉక్రెయిన్ నాలుగు నుంచి ఆరు వారాలకు మించి యుద్ధాన్ని కొనసాగించలేకపోవచ్చు. అందుకే జెలెన్ స్కీ"అమెరికా మద్దతు లేకుంటే ఉక్రెయిన్ మనుగడ కష్టమే" అని బహిరంగంగా అంగీకరించాడు.

### యూరప్‌కు జెలెన్ స్కీ హెచ్చరిక

ట్రంప్ పాలనలో అమెరికా మీద ఆశలు పెట్టుకోవడం మానేయాలని, యూరప్ దేశాలు తమ భద్రత కోసం స్వంత సైన్యం (యూరో పియన్ ఆర్మీ) ఏర్పాటు చేసుకో వాలని జెలెన్ స్కీ పిలుపు నిచ్చా డు. ఇటీవల ట్రంప్, పుతిన్‌తో మాట్లాడిన తర్వాత ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం, యూరప్ దేశాలను సంప్రదించకుండా రష్యాతో చర్చలు జరిపడం ఈ నిర్ణయానికి దారి తీసింది. "యూరప్ భద్రతకు ప్రమాదం వాటిల్లే అంశాల్లో అమెరికా 'నో' చెప్పొచ్చు. కాబట్టి ఇప్పుడు యూరప్ తన సైనిక శక్తిని పెంచుకోవాలి" అని జెలెన్ స్కీ అన్నాడు. అంతేకాదు, ఉక్రెయిన్‌ని పక్కన పెట్టి ఎలాంటి ఒప్పందాలూ జరగవని స్పష్టం చేశాడు"ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్ గురించి నిర్ణయాలు తీసుకోలేరు. యూరప్ లేకుండా యూరప్ భద్రతపై నిర్ణయాలు తీసుకోలేరు."


### అమెరికా మోసానికి మరో ఉదాహరణ:

ఉక్రెయిన్‌తో పాటు యూరప్ దేశాల భద్రతలో అమెరికా వెనుకడుగు వేయడం అన్యాయమే. కానీ ఇది కొత్త విషయం కాదు. చరిత్రలో అమెరికాను నమ్మి అభివృద్ధి చెందిన దేశం ఒక్కటి కూడా లేదు. ప్రపంచంలోని అనేక యుద్ధాల వెనుక అమెరికా ఉంది. పొరుగు దేశాల మధ్య సంఘర్షణలను రెచ్చగొట్టి ఆయుధాలను అమ్మడం, యుద్ధాల ద్వారా లాభాలను అందుకోవడం అమెరికా వ్యూహం.జెలెన్ స్కీ ఈ నిజాన్ని ఆలస్యంగా గ్రహించాడు. అమెరికా మాటలు నమ్మి శత్రువైన రష్యాతో యుద్ధానికి దిగిన ఉక్రెయిన్ ఇప్పుడు ఒంటరైంది. కొత్త అధ్యక్షుడు ట్రంప్ మద్దతును ఉపసంహరి ంచుకోవడం మరోసారి స్పష్టం చేసిందిఅమెరికా మాటలు నమ్మి బాగుపడే దేశం మరొకటి ఉండది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# దేశ చరిత్రలో స్థిర స్థాయిగా నిలిచిన యోధుడు చత్రపతి శివాజీ



మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, భారతీయ వీరత్వం, రాజకీయ ప్రతిభకు ప్రతీకగా నిలిచిన చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం సాహసపు కథలతో, విజయాలతో, మానవీయ విలువలతో నిండి ఉంది. అతని జీవిత యాత్ర. రణరంగమై నిత్యం యుద్ధాలతో, మాతృభూమి కోసం మొగలులతో నిరంతరం పోరాటం చేసిన యుద్ధ యోధుడు.శివాజీ 1630 ఫిబ్రవరి 19న శివ్నేరి కోటలో జన్మించాడు. తల్లి జిజాబాయి, మార్గదర్శకుడు దాదాజీ కొండదేవ్ ప్రభావంలో అతను స్వభావిక నాయకత్వం, యుద్ధ కళలను నేర్చుకున్నాడు. 1643లో కేవలం 13 సంవత్సరాల వయస్సులోనే అతను మొదటి సైనిక ప్రదర్శనగా తోర్నా కోటను స్వాధీనం చేసుకున్నాడు. ఇది మరాఠా స్వరాజ్య స్థాపనకు మొదటి మెట్టుగా నిలిచింది. 1646-1655 శివాజీ రాజ్గడ్, ప్రతాప్గడ్ వంటి కోటలను జయించి, పశ్చిమ భారతదేశంలో తన ప్రాబల్యాన్ని విస్తరించాడు. అతని పరిపాలన విధానంతో ప్రజలను ఆకర్షించడు.1659లోబిజాపూర్ సుల్తానేట్ యొక్క సేనాధిపతి అఫ్జల్ ఖాన్తో యుద్ధం చేసి. ప్రతాప్గడ్ యుద్ధంలో, శివాజీ అఫ్జల్ ఖాన్ను ఓడించి, మరాఠా శక్తిని భారత ఇతిహాసంలో ఒక ప్రధాన శక్తిగా నిలిపాడు.మొఘలులతో సంఘర్షణ మరియు రాజ్యాంగ నిర్మాణంలో భాగంగా 1660లలో ఔరంగజేబు నాయకత్వంలోని మొఘల్ సామ్రా జ్యంతో శివాజీ యుద్ధాలు తీవ్రమయ్యాయి.1664లో సూరత్ దాడి మొఘల్ ఆర్థిక వ్యవస్థకు ఒకపెద్దదెబ్బ.అయితే,1665లో పురందర్ ఒప్పందం తర్వాత శివాజీ మొఘల్ ఖైదీ అయ్యాడు. కానీ 1666లో అతను మొగుల సామ్రాజ్యం నుండితప్పించుకుని,తిరిగిస్వరాజ్యాన్నిపునరుద్ధరించాడు. 1670-1674 శివాజీ తన సైన్యాన్ని మళ్లీ సంఘటితం చేసుకుని, కొండానా, సింహగడ్ వంటి కోటలను తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. ఈ కాలంలో, అతను సముద్రపు సైన్యాన్ని (నౌకాదళం) ఏర్పాటు చేసి, పశ్చిమ తీరంలో సురక్షితమైన ఆధిపత్యాన్ని స్థాపించాడు. చత్రపతి పట్టాభిషేకం మరియు సామ్రాజ్య నిర్వహణ 1674 జూన్ 6నరాయ్గడ్ కోటలో శివాజీకి చత్రపతి అనే బిరుదుతో గొప్ప పట్టాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా, అతను హిందూ రాజ్యం యొక్క సార్వభౌమత్వాన్ని ప్రకటించాడు. తన పాలనలో, అతను అష్టప్రధాన్ మండలి (8 మంత్రుల కౌన్సిల్)ను ఏర్పాటు చేసి, న్యాయవ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ, సైన్య నిర్వహణలో సంస్కరణలు చేపట్టాడు. ప్రజా సేవ మరియు సామాజిక న్యాయాన్ని ప్రాధాన్యతనిచ్చాడు. 1680 ఏప్రిల్ 3న, శివాజీ మహారాజ్ మరణించాడు. అతని మరణం తర్వాత, మరాఠా సామ్రాజ్యం అతని వారసులైన సంభాజీ, రాజారాం చేత విస్తరించబడింది. శివాజీ యొక్క వ్యూహాత్మక యుద్ధ తంత్రాలు, ప్రజా-కేంద్రిత పాలన, సాంస్కృతిక గర్వం భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా మిగిలాయి. ఆధునిక కాలంలో, బాల గంగాధర తిలక్ వంటి నాయకులు శివాజీని జాతీయ ఐక్యతకు ప్రతీకగా ప్రచారం చేశారు.

చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం కేవలం సైనిక విజయాల కథ కాదుబీ ఇది న్యాయం, సాంస్కృతిక సంరక్షణ, మరియు ప్రజా సేవ యొక్క మార్గదర్శి. అతని జీవిత సంఘటనలు ప్రతి భారతీయుడికి స్వాతంత్ర్యం మరియు స్వాభిమానానికి ప్రేరణనిస్తూ, ఇతిహాసంగా మిగిలిపోయాయి. నేటి సాంకేతిక యుగంలో కూడా అనేక మంది యువకులు శివాజీని ఆదర్శంగా తీసుకొని వారి జీవిత గమనంలో గమ్యంలో వస్తున్న మార్కులను పడుతున్న బాధలను ఎదుర్కొంటూ దేశ అభ్యున్నతకై పోరాటం చేస్తున్నారు. శివాజీ భారతదేశం చరిత్రలో స్థిర స్థాయిగా నిలిచిపోయి దేశమాత హృదయములో అతని యొక్క నామస్మరణ ఇప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంది. దీనికి నిదర్శనం దేశవ్యాప్తంగా శివాజీని గుర్తు చేసుకుంటూ అతని ఆశయ సాధనలో నడిచేందుకై దేశవ్యాప్తంగా శివాజీ విగ్రహాలను ప్రతిష్ట చేసుకొని అతని ధీరత్వాన్ని వీరత్వాన్ని నిత్యము గుర్తు చేసుకుంటున్న నేటి తరం భారతీయ యువకులు దేశం సేవలో నిమగ్నం కావాలని కోరుకుంటూ. (ఫిబ్రవరి 19 చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా)



పూసపాటి వేదాద్రి
కవి సాహితీ విశ్లేషకులు
9912197694

# కుంభమేళా యాత్రికులకు దేశ రాజధానిలో అంతిమయాత్ర




మహా కుంభమేళా పురస్కరించుకొని శనివారం రాత్రి ప్రయాగ రాజ్ వెళుతున్న యాత్రికులకు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ కాలరాత్రి అయినది రైల్వే శాఖ ముందస్తు ప్రణాళికలు భద్రత రక్షణ ఏర్పాటు చేయుటలో విఫలం చెందుట ప్రధాన కారణము దేశ వ్యాప్తంగా లక్షలాదిమంది ప్రయాణికులు రైళ్ళలో ప్రయాణం చేస్తూ ప్రయాగరాజ్ వెళ్తున్న సంగతి అందరికీ విధితమే న్యూఢిల్లీ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది అవగాహన రాహిత్యం నిర్లక్ష్య వైఖరి ఉన్నతాధికారుల సరియైన పర్యవేక్షణ లోపం పరస్పర సమాచారం సహకారం లేకపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని చెప్పక తప్పదు 18 మంది ప్రయాణికులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమైన విషయం ఆ కుటుంబాల పరిస్థితి వర్ణనాతీతం క్షతగాత్రులైన వారి సంగతి మరీ దారుణంగా ఉంటుంది వారికి సరియైన వైద్య సౌకర్యం పూర్తిగా కోలుకొని దవాఖానాల నుండి ఇంటికి వెళ్లే వరకు అన్ని రకాల వసతులు మరియు వారి సహాయకులకు కూడా ఉచితంగా కల్పించాలి ఏదో తాత్కాలికంగా సహాయం చేసి దులుపు కొనడం భావ్యం కాదు. ఈ దుర్ఘటనలో మరణించిన గాయపడిన కుటుంబాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యా అర్హతలను బట్టి రైల్వే శాఖలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించాలి

న్యూ ఢిల్లీ స్టేషన్లోని సిబ్బంది బాధ్యత రహిత కారణంగా ప్లాట్ ఫారం నెంబర్లు మార్చినట్టు ప్రకటనలు చేయడం ఒకటే పేరుతో రెండు రైళ్లు ప్రయాగరాజ్‌కు వెళ్లడం ఈ దుస్థితికి కారణమని రైల్వే శాఖ ప్రాథమికంగా వెల్లడించి నది వేలాదిమంది స్టేషన్ లోపలికి వస్తున్నప్పుడు నియంత్రించకపోవడం తగినంత మంది రైల్వే రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం ప్రతి గంటకు 1500 జనరల్ టికెట్లు అమ్మడం జరిగినదని తెలుపుతున్నారు ప్యాసింజర్ రైళ్ళలో రెండు లేదా మూడు జనరల్ బోగీలు ఉంటున్నవి అటువంటి అప్పుడు ప్రతి గంటకు 1500 టికెట్లు అమ్మడం క్షమించరాని విషయం లాభాపేక్ష ఒక్కటే రైల్వే శాఖ ఆశిస్తున్నది కానీ ప్రయాణికులు రెండు మూడు భోగిలలో ఏ విధంగా ప్రయాణిస్తారని ఆలోచించకపోవడం విస్మయాన్ని కలిగిస్తున్నది.

రైల్వే శాఖ అన్ని రంగాలలో ఆధునికీకరణకు అత్యంత ప్రాధాన్య మిస్తూ ప్రపంచ స్థాయికి తీసుకొని పోవుటకు ఉవ్విళ్ళూరుతున్నది వందే అమృత్ భారత్ హై స్పీడ్ రైళ్ళు స్టేషన్లను అత్యాధునీకరి ంచడం చేపట్టడం ప్రశంసించతగినదే.

గతంలో ఉన్న మాదిరిగా రైల్వే శాఖకు ప్రత్యేకమైన బడ్జట్ లేకపోవడం వలన స్వతంత్రంగా ప్రయాణికుల అవసరాలు తగ్గట్టు కొత్త రైళ్ళు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్టాపులను నెలకొల్పలపకపోవడం తగినంత సిబ్బంది నియామకాలు జరపక పోవడం రక్షణ భద్రత విషయంలో కూడా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు ఫలితంగా ప్రమాదాలు ఇటీవల కాలంలో తరచుగా జరుగుచున్నవి రైలు ప్రయాణం అంటేనే ప్రజలు బీతిల్లుతున్నారు ప్రస్తుతం రైల్వే శాఖ తీసుకుంటున్న నిర్ణయాలు సంపన్న వర్గాలకు మాత్రమే ఉపయోగపడే విధంగా ఉంటున్నవి ప్లాట్ ఫారాల పైన రైలులో టిక్కెట్లు లేని ప్రయాణికులను పట్టుకొనుటలో చూపిస్తున్న శ్రద్ధ అదే స్థాయిలో మౌలిక వసతులు కల్పించడం లేదు టిక్కెట్లు లేని ప్రయాణం నేరమే లాభాపేక్షే ప్రధాన ధ్యేయంగా నిర్వహించడం శోచనీయమైన విషయం సామాన్య ప్రయాణికుడు రైలులో ప్రశాంతంగా సౌకర్యవంతంగా ప్రయాణం చేసినప్పుడే రైల్వే శాఖ ప్రజల మన్నలను పొందుతుంది

దండంరాజు రాంచందర్ రావు
రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్
సింగరేణిభవన్ హైదరాబాద్
9849592958

## ఒక విశాల హృదయం

నేను అనే అహాన్ని అణచివేస్తూ
మన అనే స్నేహాన్ని దగ్గర చేస్తూ
ఒక విశాల హృదయం గల మానవత
తూర్పు కిరణమై వెలుగును పంచింది
లోకంలో ఎక్కడో ఒకచోట
మనిషి తత్వం బ్రతికే ఉంది
నాది అనే స్వార్థానికి కళ్లెం తొడిగి
చీకట్లో చందమామలా దారి చూపింది
సమాజంలో ఎక్కడో ఒకచోట
నీతి పురివిప్పి ఆడుతూనే వుంది
దీపంలా లోకానికి జ్ఞానోదయం చేసింది
వ్యవస్థలో ఎక్కడో ఒకచోట
విజ్ఞానం రెక్కలు విప్పి విహరిస్తూనే వుంది
ఎర్రబడే కళ్ళకు హితబోధ చేసి
మాసిన మనసును సుద్ది చేసి
అత్యాశలేని మనుగడ కాలం కోసం
ఒక పుస్తకం పాఠాలను నేర్పించింది
ఎప్పుడో ఒకసారి ఒకనాడు
అక్షరాలతోనే మస్తిష్కాన్ని కడగబడుతుంది

- నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636

## దేశమంటే మనుషులోయ్!

ప్రేమల్లో వెలుగులీన ప్రయత్నిస్తే,
కులాలు, మతాలు పెనవేసుకుపోయిన
హృదయాల్లో -
ప్రేమ వెలుగమంటే వెలుగుతుందా?
కులహంకార కుడ్యాలకు ప్రేమ ఏనాడూ
చిగురించదు!
మతమౌఢ్యపు తొక్కిసలాటలో ప్రేమెప్పుడో
రక్తమోడుతూ మరణించింది!
నీ అగ్రకుల చెల్లెల్ల మనసుల్లో ఓ దళిత
హృదయం గూడుకట్టుకుంటుందనీ -
ఆ గూటిని నీవు చిందర వందర
చేయకుంటే,
నీ ఉనికి అదృశ్యమవుతుందనే కదా,
ఇన్ని ప్రేమలని మట్టి కరిపిస్తున్నావు!
దేశాన్ని ప్రేమిస్తున్నానని రోజంతా మహా
గప్పాలు కొట్టే,
నీ స్వనిర్వచిత దేశంలో మేము
లేమనుకుంటా!
ఒకవేళ ఉంటే, ఒక ప్రణయ్ లానో,
ఒక బంటీలానో, ఇంకెన్నో ప్రేమ
హృదయాలని,
ప్రేమ రుచే తెలియని నీ హృదయం
చంపేసేదా?
"దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే
మనుషులోయ్!" -
ఇది తెలియకుండానే, దేశం మీద ప్రేమ
పుట్టుకొస్తుందా నీకు?
మనసుల్ని మరుగుజ్జులుగా చేసి ఆడించే
నిన్ను,
ఏ దేవుడు మాత్రం ఎలా క్షమిస్తాడు?
దేవుడి పేరు చెప్పుకొని,
ఏ రాజ్యాలు నీవు స్థాపించలేవు!
ఏ రాజ్యాంగాన్ని తిరిగి రాయలేవు!
అజ్ఞానం గూడు కట్టుకున్న చోట,
ఉన్మాదం ఉరకలెత్తుతుంది!
ప్రేమని మనసారా ప్రేమించిననాడు,
ఈ దేశాన్ని ప్రత్యేకించి ప్రేమించాల్సిన
పన్లేదు!

-బాలాజీ పోతుల
8179283830



## ఏ కాలంలో ఉన్నామో..!!

కలి కాలాన్ని
నడుముకి కట్టుకుని లాగుతున్నాం
భూత భవిష్యత్ వర్తమానాలను
అద్దంలో చూస్తూ భ్రమ పడుతున్నాం
పోయిన కాలం మంచిదని
నేటి స్థితులకు అద్దం పడుతున్నాం

గాలికి ఎగిరే
విజ్ఞానాన్ని విశాలంగా పెంచుకుని
ఈ సువిశాల ప్రపంచంలో
ఎంతో స్వేచ్ఛగా విహరిస్తూ పోతున్నాం
స్వార్థపు నవ్వుల్ని వెలిగించే పనిలో పడి
మంటను కూడా దీపంలా పరిగణిస్తున్నాం

మాత్రా బిల్ల గొంతులోకి వేస్తేగానీ
మనుగడ సాగించలేని పరిస్థితిలో వున్నాం
వింత వింత రోగాల పుట్టలు పగిలిపోతున్నా
విచిత్రాల తిండి ధ్యాసను మరచిపోలేకున్నాం
ఏ కాలంలో వున్నామో తెలియని తికమకలో
రణ భూమిని కూడా ఆట స్థలం చేసుకుని
యుద్ధాలకు పదును పెడుతున్నాం

ఎన్నో విపత్తులతో కరచాలనం చేస్తూనే
బంధాల మధ్యన నిప్పు రాజేస్తున్నాం
ఉదయం అస్తమయం తెలియనంతగా
ఉరుకుల పరుగుల జీవన చక్రాల మధ్యలో
ఎత్తు పల్లాలను దాటెళ్ళిపోతున్నాం
భూమధ్య రేఖపై రంగుల జెండా నాటేసి
ఊసరవెల్లి రంగుల్ని లెక్కబెడుతున్నాం

- నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636

# పేదోడి రైలు ప్రయాణం ఎంత కష్టం !

పేదోడి రైలు ప్రయాణం అంటేనే ఎప్పుడు? ప్రయాణం చావుకు దారి తీస్తుందో అంతుచిక్కని పరిస్థితి! కోవిడ్ సందర్భంగా కూడా ఎన్నో దుర్ఘటనలు చూసాము.ప్రభుత్వం ఒక్క విషయంలోనూ భాధ్యత తీసుకోదు! పేదోడి రైలు డబ్బాలు మారవు! అందులోని సౌకర్యాలు మారవు! రోజులు, గంటల తరబడి ట్రైన్స్ ఆలస్యంగా నడుస్తాయి. రైల్వే స్టేషన్ లలో క్రిక్కిరిసి పోయి నిద్రా,ఆహారాలు మాని ప్రయాణం కోసం వేచి ఉండడం ఇంకా 75 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో, పీఎం మోడీజీ అమృత్ కాల్‌లో కూడా ఎదురు చూడడం ఆగలేదు!

### పేదోడి కష్టాలు తీరలేదు!

ఇంకా పేదోడికి, మధ్యతరగతి, కుటుంబాలకు ప్రయాణాలలో అవే కష్టాలు! కుంభ మేళా ప్రయాణ కష్టాలు మరింత పెరిగి పోయాయి !రైల్వే అధికారుల, మంత్రిత్వ శాఖ నిర్లక్ష్యం కు పరాకాష్ట ఈ సంఘటన!శనివారం రాత్రి 2 నుంచి 16 ప్లాట్ ఫారం కు డిల్లీ నుంచి ప్రయగ్రాజ్ కు వెళ్ళే రైళ్లు మారిన సమాచారం రాగానే హడావిడిగా ప్రయాణికులు హడావిడిగా పరుగులు ఎత్తి కింద పడిపోయారు. తొక్కిసలాట జరిగింది. ఇందులో 18 మంది ఊపిరి కోల్పోయారు.

### మౌత్ కా సఫర్!

గరిబ్ కా మౌత్ కా సఫర్ అయిపోయింది.పేదోడి చావు ప్రయాణంగా డిల్లీ రైల్వే స్టేషన్ మారిపోయింది. ఈ సంఘటన పేదోడికి రైలు ప్రయాణం అంటే నే చావుకు పయనం అనే పరిస్థితి ఉన్నది. పాలకులకు అసలు భాధ్యత లేదు. ఒడిశాలో జరిగిన ఘోర రైల్వే ప్రమాదం, భారీగా మరణాలు సంభవించినపుడు కాని, అంతకు ముందు కాని, మొన్నటి కుంభ మేళ లో 30 మంది మరణించిన తర్వాత కూడా ముందు సమాచారం ను దాటేయడం, ఆ తర్వాత అంగీకరించడం, అసలు నైతిక విలువలను పాటించక పోవడం కామన్ అయిపోయింది. ప్రధాని నరేంద్ర మోడీ రైతుల ఆందోళన సందర్భంగా,750 మంది రైతులు ఊపిరి కోల్పోయారు. అప్పుడు వారు ఏమైనా నా కోసం చనిపోయారా! అంటారు పీఎం మోడీ! పుల్వామ సంఘటనను, వాడుకుని 2019 పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందుతారు. నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు ను తన వాహనంతో తొక్కి చంపిన అప్పటి హెూం సహాయ మంత్రి అజయ్ మిశ్రాను కనీసం రాజినామ చేయించకుండ, మరో సారి పోటీకి బీజేపీ టిక్కెట్ కూడా ఇస్తారు. అంతర్జాతీయ మహిళా కుస్తీ పిహెల్వాన్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ మీద చర్యలు ఉండవు. తండ్రికి కాకుండా కొడుక్కు టిక్కెట్ ఇస్తారు. అసలు నైతిక విలువలు లేవు, భాధ్యతలు లేవు! గతంలో మన లాల్ బహదూర్ శాస్త్రి లాంటి వాళ్ళు, చివరికి నితీష్ కుమార్ సైతం రైలు ప్రమాదాలకు నైతిక భాధ్యతలు వహిస్తూ రాజీనామా చేసిన దాఖలాలు ఉన్నాయి. కానీ ఇప్పటి రైలు మంత్రి అశ్విని వైష్ణవ్ కు మాత్రం అవేమీ లేవు! డిల్లీలో కనీసం కంట్రోల్ రూం ఏర్పాటు చేయలేదు. ముందస్తు జాగ్రత్త చర్యలు లేవు. ఇటీవలి ఒక స్టేషన్ లో బోగి అద్దాల పగుల గొడుతూ, బోగీలో ఉన్నవాళ్ళ మీద బయట కిటికీల నుంచి దాడులు చేసిన సంఘటనలు చూసాము! ఫ్రస్టేషన్ అంతా ఒక అరాచకంగా మారడం కనిపించింది.రిజర్వేషన్ ఉన్న వాళ్ళు తమ సీటు కాదు కదా, కనీసం కంపార్ట్మెంట్ దగ్గరి వెళ్ళ లేని పరిస్థితి వచ్చింది! ఇక మొన్న డిల్లీలో జరిగిన సంఘటన పై,డిల్లీ ఎల్జి కానీ, రైల్వే మంత్రి కానీ, పిఆర్ఓ కాని సంఘటన మీద ఒక్కో టైంలో ఒక్కో రకంగా స్పందించారు.




### ప్రెస్ నాట్ అలౌడ్!

నిజానికి డిల్లీలోని లోక్ నాయక్ ఆసుపత్రిలోనికి ప్రెస్‌ను కాదుకదా, బాధితుల కుటుంబ సభ్యులను అనుమతించలేదు. మృతుల సంఖ్య ఎక్కువగా ఉండవచ్చు, అంటున్నారు. గాయపడ్డ వారి సంఖ్య 50 దాటింది అంటున్నారు. కేంద్రం ఎందుకు నిజాన్ని దాచడానికి ప్రయత్నిస్తున్నదో అర్థం కాదు. ఎప్పుడు ఎక్కడ అయినా, అది దొంగ ధూళి బాబా వెంట పరిగెడుతూ వంద మందికిపైగా మరణాలు సంభవించినపుడు కానీ, ఒక బ్రిడ్జి కూలి వందల మంది మరణించినపుడు, కాని నిజాన్ని దాయడం మూడు సార్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంకే సాధ్యం అయ్యింది, అనిపిస్తున్నది. డిల్లీ లోనీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట మరణాల సంఘటన పేదోడి ప్రయాణ ఘోషను స్పష్టం చేస్తున్నది. మన దేశంలోని పేదోడి పైసలతో నడిచే రైళ్ల లో వారికి స్థానం ఎక్కడ ఉందో, స్పష్టం చేస్తున్నది.

### భద్రమైన ప్రయాణం ఏది?

మనిషి చావగానే పరిహారాలు ప్రకటించడం, కాదు, పేదోడి ప్రయాణం కనీసం సదుపాయం తో ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలి! ప్రాణాలు పోకుండా సేఫ్ జర్నీ ఉండే విధంగా చూడాలి! అంతా కుశలం , షిచ్వేషన్ అండర్ కంట్రోల్ , పరిహారం బాధితుల ఇండ్లకు అందచేశా ము. మరికొన్ని రైళ్లు వేసాము, అంటూ ట్వీట్లు చేయడం కాదు! భవిష్యత్తు గురించి చెప్పండి! భద్రతతో కూడిన రైలు ప్రయాణం గురించి చెప్పండి!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

## వేర్లు

వాళ్ళు వేర్ల లాంటి వాళ్ళు
అవి మనకు కనిపించకపోతేనేం
అవనిలోని నీటిని, ఖనిజ లవణాలను
దారువు పోషక కణజాలం ద్వారా
కాండానికి కొమ్మలకు పత్రాలకు
పంపిస్తూ
మొక్కను సజీవంగా
వుండేలా ఎట్లా చేస్తుందో
రాడికల్స్ అంతే
వాళ్ళ అమరత్వం
నీరు ఖనిజ లవణాల రూపములో
నేల నేలంతా
విస్తరించి సజీవంగా ఉండేలా చూస్తారు

- శాఖమూరి రవి
7893223770

(యాభై ఏళ్ల రాడికల్ విద్యార్థి సంఘం సభలు నేపథ్యంలో)

# సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి

- తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి
- మహిళలకు ఏమి చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వక రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని, అయినా సీఎం రేవంత్ రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతుందని అన్నారు.తెలంగాణకు నీళ్లు మలపాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని పెద్దగట్టు లింగమంతుల స్వామివారి జాతరలో పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, అనుమతుల కోసం ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని,కానీ మన ముఖ్యమంత్రి మాత్రం కనీసం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు.కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో మాజీ సిఎం కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని వివరించారు.ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పాలన్నారు.రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు.మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీళ్లు ఇవ్వడం లేదన్నారు.పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని, నీళ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే అప్పుడు పంటలు ఎండిపోయాయని అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రిగా, సాగునీటి శాఖ మంత్రిగా ఉండి కూడా ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వలేక పోతున్నారని అన్నారు.రోజంతా కేసీఆర్ ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదని, ప్రజల కోసం పని చేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఏ ఒక్క అంశంపై ఆలోచన చేయకుండా పాలిస్తున్నారని చెప్పారు.మహిళా అంశాలపై సీఎం కనీసం ఒక సమీక్ష చేయలేదని, మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశామని, మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేదని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదని విమర్శించారు.ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నదని ఎత్తిచూపారు. గందరగోళం.. కాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీ పోరాడితేనే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదని చెప్పారు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదని అన్నారు.రైతులను కూడా మోసం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, నోముల భగత్, చంద్రావతి, పార్టీ ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్, వై.వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దీపిక యుగంధర్ రావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పుట్ట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో కుల గణన సర్వే నిర్వహించాలి



- బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ

**బోడుప్పల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను పూర్తి స్థాయిలో నిర్వహించి, క్షేత్ర స్థాయిలో ఖచ్చితమైన వివరాలను పొందుపరచాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ సూచించారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ కులగణన సర్వేలో పాల్గొనని వారు మరియు సర్వే పై ఆసక్తి చూపని వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించి మళ్లీ వారిని సర్వే చేయాలని సూచించారు, ఎనుమరేటర్లు సర్వేను సమగ్రంగా పూర్తి చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుల గణన సర్వే ప్రత్యేక కౌంటర్ ను సందర్శించి కుల గణన ప్రొఫార్మాలను పరిశీలించారు, ఈ సర్వే ద్వారా ప్రభుత్వం నిర్దిష్ట గణాంకాలను సేకరించి, భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాలను రూపుదిద్దుకునే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ సమావేశంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ త్రిశేశ్వర్ రావు, మేడ్చల్ జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి ఝాన్సీ, మున్సిపల్ అధికారులు, ఎనుమరేటర్లు, వార్డ్ అధికారులు పాల్గొన్నారు.

## లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

- చౌడమ్మ తల్లికి బోనం సమర్పణ



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రం సమీపంలోని దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరలో భాగంగా మంగళవారం ఎమ్మెల్సీ కవిత స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తర్వాత రెండో అతిపెద్దదైన లింగమంతుల స్వామి వారి జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. లింగమంతుల స్వామివారి దర్శించుకోవడం, చౌడమ్మ తల్లికి బోనం సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని అన్నారు.ఈ ప్రభుత్వం కూడా భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. అంతకు ముందు సూర్యాపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## ఐటీడీఏ పీవో గిరిజన ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ

- విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన ఐటిడిఏ పిఓ రాహుల్

**చంద్రుగొండ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** ఐటీడీఏ పీవో రాహుల్ గిరిజన విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఆంగ్లము గణితములో పట్టు సాధించడానికి ప్రత్యేకంగా ఉద్దీపకము అనే పుస్తకాన్ని వారికి అందించి చేయూత అందిస్తున్నారు. దానిలో భాగంగానే చంద్రుగొండ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమై వారి నుండి సమస్యలు తెలుసుకున్నారు. చిన్నపిల్లలు తమ సమస్యలను పిఓ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా కోతుల సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గదులు కురుస్తుండడంతో ఇరుకు గదుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. వాష్ రూమ్స్ కావాలని అడిగారు. శ్రద్ధగా విన్న పిఓ రాహుల్ తక్షణమే కోతుల బాధ నుంచి విముక్తి పొందే విధంగా పాఠశాల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ 15 రోజుల్లో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గదులు కురుస్తుండడంతో తమ ఇబ్బందులు గురవుతున్నామని మరమ్మత్తులు చేపించాలని కోరారు. వాటిని పరిష్కరిస్తానని తెలుపుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎటువంటి లక్ష్యాలు పెట్టుకున్నారని అడిగారు. మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఐటిడిఏ పిఓ రాహుల్ అందజేసిన ఉద్దీపకము మూడు నెలల క్రితం ఆశ్రమ పాఠశాలకు అందజేసేన పిదప విద్యార్థులలో ఎటువంటి సామర్థ్యాలు పెంపొందించుకున్నారని స్వయంగా అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. వచ్చే జూన్ నాటికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం తెలిపారు.

### సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు: ఐటీడీఏ పీవో రాహుల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గిరిజనుల కోసం ప్రత్యేక దృష్టిసారించి వారి బాగోగులు చూస్తూ ఉన్నత చదువులు చదివేందుకు అనేక పథకాలు అందజేస్తున్నారని వాటిలో భాగంగా గిరిజన ఆశ్రమ పాఠశాల జిపిఎస్‌లలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించటం లేదని తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐటీడీఏ పీవో వెంట ఐటిడిఏ ఎస్. చంద్రమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బాలిక మృతిపై విద్వేషాలు సృష్టిస్తే కఠినచర్యలు

- డిఎస్పీ సత్తయ్యగౌడ్




**మునిపల్లి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** మునిపల్లి మండలం అంతారం లో రాళ్ళ దాడి ఘటనలో అలియా బేగం మృతిపై విద్వేషాలు సృష్టించి రెచ్చగొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్యగౌడ్ అన్నారు.మంగళవారం బుదేరా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ ఘటనను కొందరు వ్యక్తులు మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు.ఇది ఉద్దేశ్య పూర్వకంగా చేసింది కాదని,అనుకోకుండా జరిగిన సంఘటన అన్నారు.బాలిక మృతికి కారకులైన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపామన్నారు.ఈ విషయంలో ఎవరైనా వాట్సాప్, పేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో సీఐ వెంకటేష్, ఎస్సై రాజేష్ నాయక్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం సదాశివపేట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆంజనేయులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, పట్లూరి నాగరాజుగౌడ్, గుండు రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆసుపత్రికి అంబులెన్స్ వచ్చిందోచ్






**వీపనగండ్ల, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అంబులెన్స్ కేటాయించారు. గత ఐదు రోజుల క్రితం మండల కాంగ్రెస్ నాయకులు మంత్రిని క్యాంప్ కార్యాలయంలో కలిసి మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం లేక మండల అత్యవసర వైద్య సదుపాయం కోసం ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అందుకే వెంటనే అంబులెన్స్ ను కేటాయించాలని కోరగా స్పందించిన మంత్రి వెంటనే అంబులెన్స్ కేటాయించారు. ఈ సందర్భంగా గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## శంషాబాద్ నుంచి విదేశీ కరెన్సీని తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

- దుబాయ్ వెళ్తున్న ప్రయాణికుని వద్ద నుంచి 22.75 లక్షల విదేశీ కరెన్సీ స్వాధీనం



**శంషాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విదేశాలకు తరలిస్తున్న విదేశీ కరెన్సీని మంగళవారం డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెల్లవారుజామున హమ్మద్ అమీర్ దుబాయ్ వెళ్లేందుకు తన లగేజ్ తో వెళ్తుంటే హమ్మద్ అమీర్ లగేజ్‌ని స్కానింగ్ చేయగా 22. 75 లక్షల విదేశీ కరెన్సీ ఉన్నట్లు డిఆర్ఐ అధికారులు గుర్తించారు. అమీర్ అనే ప్రయాణికుని డిఆర్ఐ అధికారులు అదుపులకు తీసుకొని విచారిస్తున్నారు.

## ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో పొందిన శిక్షణ అనుభవాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ అధికారులకు సూచించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంసిఆర్‌హెచ్ఆర్‌డి ఇనిస్టిట్యూట్ 139వ స్థాయి-డి శిక్షణా కార్యక్రమంలో భాగంగా, కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ ఆఫీసర్ల 16 మంది బృందంతో శిక్షణా కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల క్రియాశీల అమలుతోనే ప్రజలకు నిజమైన లబ్ధి కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పథకం లక్ష్యం, ఆచరణ విధానం, క్షేత్రస్థాయిలో దాని ప్రభావాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడమే ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, సమర్థతను పెంచుతుందని అన్నారు. శిక్షణలో భాగంగా అధికారులు మల్దకల్ మండలంలోని శేషంపల్లి గ్రామం, గద్వాల మండలంలోని కొత్తపల్లి గ్రామం, ధరూర్ మండలంలోని జంపల్లి గ్రామం, కేటీ దొడ్డి మండలంలోని మైలగడ్డ గ్రామం, గద్వాల మున్సిపాలిటీ వంటి ప్రాంతాలను సందర్శించి పథకాల అమలు తీరును పరిశీలించారని, ఆయా పథకాల ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాల ఆధారంగా అర్థం చేసుకున్నారని వివరించారు.వ్యవసాయం, డి.ఆర్.డి.ఓ,మిషన్ భగీరథ, జెన్కో, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, స్వచ్ఛ భారత్,చేయూత పింఛన్లు తదితర ప్రభుత్వ పథకాలపై విశ్లేషణ చేపట్టారని తెలిపారు. కలెక్టర్ అధికారులను తమ అనుభవాలను పంచుకోవాలని తెలిపారు. అధికారులు పథకాల అమలు తీరును దగ్గరగా పరిశీలించడం, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవి ఎలా ప్రయోజనకరంగా ఉంటాయో అర్థం చేసుకోవడం చాలా విలువైన అనుభవమైందని అన్నారు. ఈ పర్యటన భవిష్యత్తులో కొత్త విధానాలను అమలు చేయడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని వారు అభిప్రాయపడినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ ఆఫీసర్లు, తదితరలు పాల్గొన్నారు.

## జూపల్లి కృష్ణారావును కలిసిన విద్యుత్ శాఖ యూనియన్ నాయకులు



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** ఐఎన్‌టియుసి 327 యూనియన్ తరపున ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని మంగళవారం హైదరాబాద్‌లో తన ఆఫీసులో కలసి విద్యుత్ సంస్థ లో ఉన్నటువంటి కార్మికుల సమస్యలపై వారికి విన్నవించడం జరిగిందనీ గద్వాల విద్యుత్ శాఖ యూనియన్ నాయకులు క తెలిపారు. ముఖ్యంగా ఆర్టిజన్ సమస్యలపై వారితో చర్చించినప్పుడు ముఖ్యమంత్రి తో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మంత్రి చెప్పడం జరిగిందనీ వారు తెలిపారు. అనంతరం యూనియన్ 2025 డైరీని మంత్రికి అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 327 యూనియన్ సెక్రెటరీ జనరల్ ఈ. శ్రీధర్, గద్వాల డివిజన్ సెక్రెటరీ సంధ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గో విమానానికి తప్పిన పెను ప్రమాదం

- శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర లాండింగ్
- చాకచక్యంగా వ్యవహరించి పైలెట్

**శంషాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** కార్గో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో చెన్నై నుంచి వస్తున్న బ్లూ డార్ట్ కార్గో విమానం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్. పైలెట్ చాకచక్యంగా వ్యవహరించి లాండింగ్ సమస్యను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తెలపడంతో ఎయిర్ పోర్ట్ అధికారులు లాండింగ్ కి అవకాశం కల్పించారు. కార్గో విమానం సేఫ్‌గా ల్యాండ్ కావడంతో ఎయిర్‌పోర్ట్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



# రెవెన్యూ కార్యాలయంలో గాడితప్పిన పాలన

- సబ్ కలెక్టర్ చొరవ చూపాలని ప్రజల వినతి

**ఎడపల్లి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** ఎడపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో పాలన గాడితప్పింది. ఇక్కడ విధులు నిర్వహించే అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అంతా మా ఇష్టం అన్నట్లుగా వ్యవహరించే తీరుపై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంకు అతి దగ్గరగా ఉన్నప్పటికీ అధికారులు మాత్రం అలసత్వం వీడకుండా విధులు నిర్వహించడంపై మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వహించే కంప్యూటర్ ఆపరేటర్ నుండి మొదలుకొని అధికారుల వరకు ఏ ఒక్కరూ సమయపాలన పాటించిన పాపాన పోలేదని తమ సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఓ ఇద్దరు అధికారులు అయితే తమ ఇష్టారాజ్యంగా వ్యవహరస్తూ సర్టిఫికెట్ల కోసం వచ్చే వారిని తాము ఎక్కడ ఉన్నామో అక్కడికే రప్పించుకొని మరి సంతకాలు చేయడం అలవాటుగా మారిందని చెప్పవచ్చు. విద్యార్థుల సర్టిఫికెట్ విషయంలో గానీ, రైతుల సమస్యల విషయంలో గానీ సదరు ఇద్దరు అధికారులు వారిని పట్టించుకున్న పాపాన పోలేదని దాంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు. ఓ అధికారి అయితే సర్టిఫికెట్ల విషయంలో తమ కిందిస్థాయి సిబ్బంది సర్టిఫికెట్లను పూరించి ఇస్తే గాని సంతకం చేయడం లేదని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అసలు సదరు అధికారికి



తాను ఏ సర్టిఫికేట్ సదరు విద్యార్థికి గాని, రైతుకు గాని జారీ చేస్తున్నాననే విషయం కూడా తెలవకపోవడం కొసమెరుపు అని చెప్పవచ్చు. ఇక మరో స్థాయి అధికారి అయితే తన హెూదాను చూపించుకుంటూ కిందిస్థాయి అధికారి రాయడంలో చిన్న పొరపాటు జరిగిన ఆ అధికారి దగ్గరికి వెళ్లి సరిచేసుకొని రావాలంటూ హుకుం జారీ చేయడం అలవాటుగా మారిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయంలోకి వచ్చే ప్రజలపై కనీస మర్యాదను పాటించకపోవడం ఇక్కడి అధికారులకు పరిపాటిగా మారిందని చెప్పవచ్చు. తమకు అనుకూలమైన కొంతమంది వ్యక్తులు కార్యాలయానికి వస్తే మాత్రం వారి పనులను వెంటనే చక్కబెడుతున్నారనే ఆరోపణలు సైతం జోరుగా వినిపిస్తున్నాయి. కార్యాలయానికి ఎవరు వస్తున్నారు... వచ్చేవారు ఎవరో అనే విషయం సైతం పట్టించుకోకుండా ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్ల జారీ విషయంలో లేనిపోని ఆటంకాలు సృష్టిస్తూ సరైన ధ్రువపత్రాలు లేవంటూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పు కుంటున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్టిఫికెట్ల జారీ విషయంలో ఓ కంప్యూటర్ ఆపరేటర్ తమకు అనుకూలమైన వ్యక్తులకు సంబంధించిన సర్టిఫికెట్లను వెంటనే జారీ చేస్తున్నారని ఇందుకు సదరు ఇద్దరు అధికారులు సైతం పట్టనట్లు వివరిస్తున్నారనే ప్రచారం సైతం మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎడపల్లి రెవెన్యూ కార్యాలయంలో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా అధికారులు అనుసరిస్తున్న తీరుపై బోధన్ సబ్ కలెక్టర్ చొరవ తీసుకొని విద్యార్థులకు, రైతులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**పనిచేయని అధికారులపై చర్యలు తీసుకుంటా : తహసీల్దార్ ధన్వాల్ నాయక్**

ఈ విషయమై ఎడపల్లి మండల తహశీల్దార్ దన్వాల్ నాయక్ ను జనంసాక్షి వివరణ కోరగా, కార్యాలయంలో పనిచేయని అధికారులపై చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా కిందిస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తానని ఆయన వివరణ ఇచ్చారు. అలసత్వం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకునే విధంగా ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తానని ఆయన అన్నారు.

## నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిని కలిసిన గద్వాల చేనేత సంఘం నాయకులు



**గద్వాల్ రూరల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** నేడు న్యూఢిల్లీలో నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ పిఎల్ సింగాల్ని మర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల చేనేత జెర్రీ చీరల సంఘం అధ్యక్షులు అక్కల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మంత్రి సురేష్, కార్మిక సంఘ కార్యదర్శి అక్కల శాంతారామ్ కలిశారు. ఎన్.హెచ్.డి.సి ఎండితో మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని చేనేత కార్మికుల పడుతున్న కష్టాలను, ఎన్హెచ్డి ద్వారా వచ్చే స్కీములను, చేనేత కార్మికుల స్థితిగతులను తెలిపారు. గద్వాలకు వచ్చి ఎన్ హెచ్ డి ద్వారా వచ్చే స్కీముల గురించి అవగాహన సదస్సు నిర్వహించగలరని కోరగా సానుకూలంగా స్పందించి వచ్చే మార్చి నెలలో గద్వాల్ జిల్లా నందు ఒక సదస్సు నిర్వహిస్తామని ఎన్హెచ్డిసి ఎండి హామీ ఇచ్చారు.

## బీవీఆర్ఐటీలో 20 నుంచి 25 వరకు ఈ బాహా సే ఇండియా పోటీలు


- పాల్గొనున్న దేశంలోని 85 కళాశాల విద్యార్థులు




**నర్సాపూర్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు ఈ బహ సే ఇండియా పోటీలు జరగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే తెలిపారు. మంగళవారం కళాశాల క్యాంపస్లో విలేకరుల సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌత్ ఇండియాలోనే రెండవసారి ఈ పోటీలను బివిఆర్ఐటి కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు,ఈ పోటీలకు దేశంలోని 85 కళాశాలల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారని ఈ పోటీలకు కళాశాల ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో వారి నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు,ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి లు డాక్టర్ దశరథ రామయ్య, డాక్టర్కే రాయుడు, డాక్టర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## హై టెన్షన్ తీగల వద్ద మంటలు పెట్టవద్దు

- రూరల్ తహశీల్దార్ రాం ప్రసాద్



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** హై టెన్షన్ తీగల వద్ద రైతు సోదరులు మంటలు పెట్టవద్దని ఖమ్మం రూరల్ తహసీల్దార్ పిల్లి రాం ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం రూరల్ మండలంలో పలు ప్రాంతాల్లో నుంచి హై టెన్షన్ తీగలు వెళ్తున్నాయని ఆ తీగల కింద తీగల దగ్గరలో వరి,పత్తి,మిరప,కంది, చెరుకు తదితర పంటలను కోసిన తర్వాత మిగిలిన చెత్తను,వ్యర్థ పదార్థాలకు నిప్పు పెట్టడం వలన పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నదని రాం ప్రసాద్ తెలిపారు.హై టెన్షన్ వైర్ కు దగ్గరలో ఎటువంటి పంటలు,చెట్లు,మొక్కలు నాట రాదని విజ్ఞప్తి చేశారు. తీగల క్రింద వ్యవసాయ బావులు తవ్వడం,పొడవైన లోహపు పైపులు,లారీలు,ట్రాక్టర్లు,ఎద్దుల బండ్లు తీగల కింద నుంచి తీసుకపోవద్దని విజ్ఞప్తి చేశారు.మంటల వలన ప్రమాదం సంభవిస్తే ప్రభుత్వ రంగ ఆస్తులు నష్టపోవడమే కాకుండా భారీ స్థాయిలో ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనంలో ఉంచుకొని రైతు సోదరులు,వ్యవసాయ కూలీలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.విద్యుత్ ప్రవాహమునకు ఎటువంటి అంతరాయము ఏర్పడిన 08742-296822,8333988856,6300136282 నెంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## కలుషితమవుతున్న కృష్ణా జలాలు..

- నీటి పొదుపు పై అవగాహన కల్పిస్తున్న అధికారులు
- లీకేజీలపై దృష్టి పెట్టలేకపోతున్నారు...



**మర్రిగూడ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** మర్రిగూడ మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామ పరిధిలో గల ఆదిమానవ వెంచర్ కు ఎదురుగా కృష్ణా జలాలు లీకై కలుషితమవుతున్నాయి. ప్రజలు వాహనాలు, బట్టలు, పశువులను ఈ నీటితో శుభ్రం చేయడంతో మురుగు గుంతగా ఏర్పడి కృష్ణా జలాలు కలుషితం అవుతున్నాయి. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్న మాట, అధికారులు నీటి పొదుపు పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు కానీ లీకేజీలపై దృష్టి పెట్టలేకపోతున్నారు, తక్షణమే ఈ నీటి లీకేజీని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా కార్యాచరణ రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వివిధ శాఖల అధికారులతో సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు సూచించారు .అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

- జిల్లా సంక్షేమాధికారిణి హైమావతి



**అల్లాదుర్గం, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** అంగన్వాడీ టీచర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా సంక్షేమాధికారిణి హైమావతి అన్నారు. మండలంలోని మస్లాపూర్ లో మంగళవారం నిర్వహించిన ప్రాజెక్ట్ స్థాయి టీచర్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు సమయపాలన పాటించి పిల్లలకు ప్రీస్కూల్ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు.ఎప్పటికప్పుడు ఆన్లైన్ రిపోర్టులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో బాల్యవివాహాలు జరగకుండా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మేనరికం వివాహాల వలన అంగవైకల్యం ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. పోషణ్ ట్రాకర్ ఆన్లైన్ అప్లికేషన్ లో టీ,ఎచ్,అర్,పిల్లల తల్లితండ్రుల యొక్క ఫోటో కాప్చర్ ను రేపటి వరకు అందరు వందశాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో పద్మలత ,ఎంపిఓ లింగప్ప, ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## 17 మందికి యావజ్జీవ కారాగార శిక్ష

- రాచకొండ పోలీసుల వేగవంతంగా నిష్పాక్షిక విచారణతో నేరస్థులకు కఠిన శిక్షలు
- ఎస్సీ ఎస్టీల మీద నేరాలకు పాల్పడే వారిమీద కఠిన చర్యలు



**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డగూడూర్ మండలంలో జరిగిన హత్యకేసులో నల్లగొండ జిల్లా ఎస్సీ,ఎస్టీ జిల్లా అదనపు జడ్జీ రోజా రమణి మంగళవారం17మందికి జీవిత ఖైదీ విధిస్తూ సంచలన తీర్పు వెల్లడించారు.2017 లో పాత కక్షల నేపథ్యంలో అడ్డగూడూర్ మండలం ఆజీంపేట గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బట్ట లింగయ్యను 2017 లో 18 మంది కలిసి హత్య చేశారు. అప్పటి నుండి కేసు పెండింగ్లో వుంది. మంగళవారం కేసు ఫైనల్కి వచ్చింది. నిందుతుల్లో ఒక వ్యక్తి అప్పటికే మరణించడం జరిగింది.పూర్తి సాక్ష్యాధారాలను అడ్డగూడూర్ పోలీసులు పకడ్బందీగా కోర్టులో సాక్ష్యాలను ప్రవేశ పెట్టగా కేసు పూర్వ పదాలు పరిశీలించి న్యాయమూర్తి రోజారమణి17 మందికి యావజ్జీవ కారాగార శిక్షను విధించారు.జడ్జిమెంట్ అనంతరం దోషులు, వారి కోసం వచ్చిన కుటుంబ సభ్యుల రోధనలతో కోర్టు ఆవరణ దద్దరిల్లిపోయింది. నల్లగొండ ట్రాఫిక్ సిఐ రాజు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయ,కఠిన బందోబస్తు ఏర్పాటు మధ్యన బస్సులో దోషులను జైలుకి పంపించారు.

## సమస్యలపై సానుకూలంగా స్పందించిన సంపత్



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** తమ గ్రామాలకు రోడ్లు సరిగా లేవని రోడ్లను వేయించాలని ఆయా గ్రామ ప్రజలు మంగళవారం గద్వాలలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ను కలవ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఇటిక్యాల మండల కేంద్రం నుండి శాంతినగర్కు, బుడ్డారెడ్డి పల్లె నుండి రామాపురం బీటి రోడ్డు గురించి ప్రస్తావించగా దానికి సానుకూలంగా సంపత్ డిఈని చరవాణిలో సంప్రదించి త్వరలో ఈ రోడ్లను పూర్తిచేయాలని సూచించారనీ ఈ విషయంపై డిఇ స్పందిస్తూ త్వరలోనే ఎస్టిమేషన్ పంపిస్తామని సానుకూలంగా స్పందించడం జరిగినదనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి. అల్ల బకాష్, చాగపురం గ్రామ అధ్యక్షుడు ఎండి. చాంద్ బాషా, ఉపాధ్యక్షుడు స్వాములు, గొల్ల వెంకట్ స్వామి, ఖాజా, హెచ్ స్వాములు, బుడ్డారెడ్డి పల్లె ఫోటోగ్రాఫర్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న నవీన్ మిట్టల్



**కీసర, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** మంగళవారం రోజున శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్. వీరి దంపతులకు ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** నారాయణపేటలో ఈనెల 21న వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారని, సీఎం పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.మంగళవారం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలలో సీఎం పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష జరిపారు.ఈనెల 21న మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ లో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా లో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారని, అక్కడి నుంచి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, అలాగే జిల్లా మహిళా సమాఖ్య భావన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని,అనంతరం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలలో వంద పడకల ఎంసిహెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) విభాగంతో పాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభాలు శంకుస్థాపనలు చేస్తారని,అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల తర్వాత కళాశాల ముందు భాగంలో ఏర్పాటుచేసే పబ్లిక్ మీటింగ్లో ముఖ్యమంత్రి పాల్గొంటారని, తిరిగి సాయంత్రం ముఖ్యమంత్రి హైదరాబాద్ బయలుదేరతారని కలెక్టర్ తెలిపారు. అయితే ముఖ్యమంత్రి సింగారం చౌరస్తా నుంచి మెడికల్ కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు దగ్గరుండి పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు.సింగారం నుంచి అప్పక్ పల్లి వరకు రోడ్డుతో పాటు ఇరువైపులా స్థలాన్ని శుభ్రంగా మార్చాలని తెలిపారు. ముఖ్యమంత్రితోపాటు కార్యక్రమంలో పాల్గొనే వివిఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, మధ్యాహ్న భోజనం మెడికల్ కళాశాలలోనే ఏర్పాటు చేయాలని, భోజనాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ పరిశీలించాలని ఆమె చెప్పారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పోలీసు శాఖ పరంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను, ముఖ్యంగా పటిష్ట భద్రత ఏర్పాట్లను చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ రామ్ చందర్ నాయక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, టీజీఎమ్ఐడిసి ఈ ఈ సురేందర్ రెడ్డి, ఎస్.ఈ జైపాల్ రెడ్డి, ఆర్డీవో మేఘా గాంధీ, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసిల్దారులు పాల్గొన్నారు.

## తూప్రాన్ డబుల్ ఇళ్లలో కార్డన్ సెర్చ్

- 95 వాహనాలు 5 ఆటోలు సీజ్



**తూప్రాన్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి సిఐ రంగకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారు జామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా కలిగి ఉన్న 5 ఆటోలు, 95కి ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు డిఎస్పి తెలిపారు.ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించాలని, వాహనాలకు సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేకుండా వాడకూడదని అన్నారు.చట్టవ్యతిరేక పనులు ఎవరు చేసినా కేసులు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కంటపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పట్టుబడిన వాహనాల ధ్రువపత్రాలు చూపించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు.ఈ తనిఖీలలో సిఐ రంగా కృష్ణ,డిఎస్పి పరిధిలోని 8 మంది ఎస్ఐ లు శివానందం మధుకర్ రెడ్డి రాజు చైతన్య రెడ్డి యాదగిరి నారాయణ అహ్మద్ సుభాష్ గౌడ్ బాలరాజు లు,95 పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**ఎన్నికల సిబ్బంది అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలి**

**సాధారణ ఎన్నికల కంటే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రత్యేకం**

**టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ బి. మహేష్ దత్ ఏక్క**

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 18( జనం సాక్షి )**



ఎమ్మెల్సీ ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్, అదిలాబాద్ ,మెదక్, కామారెడ్డి జిల్లాల టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ మహేష్ దత్ ఏక్కా, ఐఏఎస్. అన్నారు. మంగళవారం మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఏ ఆర్ ఓ అధికారులతో ఎన్నికల విధులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు తారా డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని , అంబేద్కర్ స్టేడియంలోని డిఆర్సి సెంటర్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి పరిశీలిం చారు. సమీక్ష సమావేశం సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేకత ఉంటుంద న్నారు ప్రతిసారి జరుగుతున్న ఎన్నికల్లో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని అన్నారు. ఎస్ పి టి, ఎస్ ఎస్ టి, ఎస్ ఓ టి,ఎన్సిసి టీం ల ఏర్పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, సర్వే లైన్స్ టీమ్ ఏర్పాటు పనితీరు వివరాలను కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు హాజరు కాని ఉద్యోగులకు షో కాజ్ నోటీసులు అందజేసి సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎన్నికల కు సంబంధించి మొదటి, రెండవ రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని , మూడవ రాండమైజేషన్ కూడా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు అభ్యర్థులు ఉన్నత విద్యావంతులని ఎన్నికల విధులను సాధారణ ఎన్నికల్లో కాకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాగ్రత్త వ్యవహరించాలని, ఎన్నికల నిర్వహణను చాలెంజింగ్ గా తీసుకొని పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , అదనపు ఎస్పీ సంజీవ్ రావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లాలోని నోడల్ అధికారులు, ఆర్ ఓలు , తహసీల్దార్ లు, ఎన్నికల విభాగ అధికారులు, సంబంబధిత అధికారులు, పాల్గొన్నారు.

# బొగ్గు ఆధారిత ఫ్లై యాష్ ప్రభావంపై పరిశోధన

**డాక్టరేట్ పట్టా పొందిన నాగర్ కర్నూల్ డిటిఓ చిన్న బాలు నాయక్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18(జనంసాక్షి):**



ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో బొగ్గు ఆధారిత ఫ్లై యాష్ వైవిధ్యమైన ప్రభావంపై పరిశోధనలు జరిపి మెటల్ మ్యాట్రిక్స్ మిశ్రమ పదార్థం కోసం ప్రొఫెసర్ ఆర్ రాజేంద్ర పర్యవేక్షణలో డిస్క్ బ్రేక్ పనితీరుపై జరిపిన ప్రయోగాత్మక ప్రక్రియలో నాగర్ కర్నూల్ జిల్లా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (డిటిఓ) ఎల్. చిన్న బాలు నాయక్ డాక్టరేట్ పట్టా పొందారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని మారుమూల ప్రాంతమైన యతిరాజతాండకు చెందిన చిన్న బాలు నాయక్ కష్టపడి చదివారు. ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ సరిహద్దులోని యతిరాజా తండాలో చిన్న వ్యవసాయ కుటుంబం ద్వారా నేడు ఆయన ఒక మంచి ప్రభుత్వ ఉద్యోగిగా పేరు సంపాదించుకున్నారు. రామాపురంలో పదో తరగతి వరకు విద్యను అభ్యసించిన చిన్న బాలు నాయక్ హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా ఇన్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ చదివారు. ఆ తర్వాత బీటెక్ కోసం శ్రీనిధి ఇన్స్టిట్యూట్ సైన్స్ ఆఫ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదివారు. అనంతరం మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇన్ ప్రొడక్షన్ టెక్నాలజీ స్పెషలైజేషన్ ఉస్మానియా యూనివర్సిటీలో చదివారు. మొదట తమిళనాడులోని మైనింగ్ శాఖలో నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ ఎల్ సి ఎల్), వైజాగ్ స్టీల్ ప్లాంట్ జూనియర్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ అసిస్టెంట్ మేనేజర్ గా ప్రమోషన్ పొంది ఆ తర్వాత ఏపీపీఎస్సీ నిర్వహించిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా 2012లో ఉద్యోగం సాధించి హైదరాబాద్ కు వచ్చేశారు. చిన్న బాలు నాయక్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పని చేశారు. అక్కడినుండి ఆయన బదిలీపై ప్రమోషన్ పొంది డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (డిటిఓ)గా విధులు నిర్వహిస్తున్నారు. చదువుపై ఎంతో శ్రద్ధాసక్తి కలిగిన చిన్న బాలునాయక్ ఓవైపు ఉద్యోగం చేస్తూనే మరోవైపు చదువుపై ఆసక్తితో ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఆర్ రాజేంద్ర పర్యవేక్షణలో మెటల్ మ్యాట్రిక్స్ కోసం మిశ్రమ పదార్థం కోసం ప్రొఫెసర్ ఆర్ రాజేంద్ర పర్యవేక్షణలో డిస్క్ బ్రేక్ పనితీరుపై జరిపిన ప్రయోగాత్మక ప్రక్రియలో పరిశో ధనలు జరిపి డాక్టరేట్ పట్టా పొందడం విశేషం. డాక్టరేట్ పొందడం పట్ల చిన్న బాలు నాయక్ మీడియాతో మాట్లాడుతూ.. ఇది తనకు ఎంతో సంతో షాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఏ పరిస్థితుల్లోనైనా ఎవరైనా సరే విద్యను నిర్లక్ష్యం చేయకుండా అన్ని పరిస్థితులను తమకు అనువుగా మలుచుకుని ముందడుగు వేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# స్పష్టత లేకుండా భూసేకరణ తగదు

**అదనపు కలెక్టర్ ముందు నిమ్జ్ భూ నిర్వాసితుల ఆవేదన**

**న్యాల్ కల్, ఫిబ్రవరి 18, (జనం సాక్షి)**



ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాతీయ ఉత్పాదక మండలి నింజ్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎంత మాత్రం వ్యతిరేకం కాదు. భూసేకరణ విషయంలో స్పష్టత లేకుండా భూ సేకరణ చేపట్టడం సరికాదని భూ నిర్వాసితులు వాపోయారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, హద్నూర్, గుంజేటి గ్రామాల్లోని గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక నింజ్, రెవెన్యూ అధికారులు భూ నిర్వాసితులతో గ్రామ సభలను ఏర్పాటు చేశారు. భూ నిర్వాసితులకు మరింతగా స్పష్టత ఇచ్చేందుకు నేరుగా నింజ్ జిల్లా అదనపు కలెక్టర్ రాజు హాజరై రైతులకు అవగాహన కల్పించారు. హదునూర్ లో 287 ఎకరాలకు గాను ఇద్దరు రైతులు, గుంజేటి గ్రామాల్లో 286 ఎకరాలకు గాను ముగ్గురు రైతుల మాత్రమే భూసేకరణకు అనుకూలంగా ముందుకు వచ్చారని అదనపు కలెక్టర్ గ్రామ సభలో వివరించారు. రైతులు స్వయంగా ముందుకు వచ్చి భూసేకరణకు అనుకూలంగా సహకరిస్తే ఎకరానికి రూ:15 లక్షలు చొప్పున పరిహారం అందిస్తామని, లేని యెడల "జనరల్ అవార్డు" కింద ఎకరానికి రూ:7-9 లక్షల మేర పరిహారం అందిస్తామన్నారు. "జనరల్ అవార్డు" కింద పరిహారం పొందిన అనంతరం మరింతగా మెరుగైన పరిహారం కోసం కోర్టుకు వెళ్లే అధికారం రైతులకుందన్నారు. ఒకవేళ రూ:15 లక్షల చొప్పున పరిహారం స్వీకరించిన రైతులు మాత్రం కోర్టుకు వెళ్లేందుకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. వ్యవసాయాన్నె నమ్ముకొని శతాబ్దాలుగా జీవిస్తున్న వేలాది కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే అరకొర పరిహారంతో రోడ్డున పడతామని పలువురు రైతులు వాపోయారు. ప్రాజెక్టుల ఏర్పాటు కోసం భూ సేకరణ చేపడుతున్న ఇంతవరకు ఎలాంటి పరిశ్రమలు రాబోతున్నాయి, నష్టపోయిన కుటుంబాలకు ఏ విధంగా స్వయం ఉపాధి కల్పించనున్నారు, తదితర అంశాలపై స్పష్టత ఇవ్వకుండానే భూసేకరణ చేపట్టడం ఎంత మాత్రం సరికాదని రైతులు గ్రామ సభలో వాపోయారు. కార్యక్రమంలో ఉప తహిసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, నింజ్ ఉప తాసిల్దార్ సతీష్, సిద్ధారెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ నిర్మాణానికి స్థల పరిశీలన

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**పాపన్నపేట,ఫిబ్రవరి 18(జనంసాక్షి):**



పాపన్నపేట మండలంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు.స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమి కోసం కలెక్టర్ పాపన్నపేట,తమ్మాయిపల్లి గ్రామాలలో స్థలాన్ని పరిశీలించారు. సంబంధిత స్థలాలను గుర్తించి,సరైన రహదారి అనుకూలంగా ఉండేటట్టు పూర్తి వివరాలతో నివేదిక అందించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.కాగా నిర్మాణానికి అవసరమైన సుమారు 10 నుండి 15 ఎకరాల భూమిని గుర్తించి భూపరిపాలన విభాగం హైదరాబాద్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించనున్నారు.ఈసందర్భంగా కలెక్టర్ వెంట మెదక్ ఆర్డీవో రమాదేవి,పాపన్నపేట ఇంఛార్జ్ డిప్యూటీ తహాశీల్దార్ మహేందర్,రెవెన్యూ సిబ్బంది శరత్ కుమార్,నాగరాజు,సర్వేయర్ హహెూబిలం,శ్రీనివాస్ ఉన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

**చారకొండలో 32 సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

**చారకొండ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**



సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణకు ఎంతో దోహదపడతాయని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను ముఖ్య అతిథిగా హాజరై కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు వెల్దండ, కల్వకుర్తి సీఐలు విష్ణువర్ధన్ రెడ్డి , నాగార్జున ల తో కలిసి జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి నేరాలైన సులువుగా గుర్తించవచ్చు అన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రోజు రోజుకు సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలన్నారు. యువత చెడు దారిన వెళ్లకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు మూడు లక్షల 50 వేలు విరాళ మంద చేసిన వ్యాపారస్తులకు ,నాయకులకు శాలువాతో ఘనంగా ఎస్పీ సన్మానించారు. అనంతరం జూపల్లిలో గ్రామస్తులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎస్పీ ప్రారంభించారు. కార్యక్రమంలో చారకొండ, కల్వకుర్తి ,వెల్దండ, ఊరుకొండ, ఎస్సైలు శంషుద్దీన్ మాధవరెడ్డి, కురుమూర్తి ,కృష్ణదేవ తోపాటు మాజీ జెడ్పిటిసి వెంకట్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాం గౌడ్, నాయకులు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చారకొండ బైపాస్ బాధితులకు ప్రభుత్వ న్యాయం చేయాలి




**చారకొండ ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**

చారకొండ మండల కేంద్రంలో కోల్పోయిన బాధితులు చేస్తున్న వెళ్లే నిరాహార దీక్షలు 8వ రోజుకు చేరాయి. ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు తమ న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక బాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 5వ తారీఖు నుంచి నేటి వరకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి విన్నవించిన స్పందన కరువైందని అన్నారు. బాధితులకు ఎర్రజెండా ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వంగూరు, చారకొండ ఏరియా కమిటీ కార్యదర్శి బి బాలస్వామి,

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశురాములు రిలే దీక్షలో కూర్చున్న

ఇండ్లు కోల్పోయిన బాధితులకు సంఘీభావం తెలియజేశారు. పాలమూరు అధ్యయన వేదిక నాయకులు చింతపల్లి అశోక్, బాధితులు జిల్లా అలివేల చిట్టెమ్మ బోనాలపల్లి వెంకటమ్మ, నిర్వాసితుల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి సీమార్ల విజయ, గుండె అనసూయమ్మ, లాలమ్మా పాల్గొన్నారు

# సింగరేణి కార్మికుల,సంస్థ అభివృద్ధికి సహకరిస్తాం

**నస్పూర్, ఫిబ్రవరి 18, (జనంసాక్షి)**



ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల,సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని శ్రీరాంపూర్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు దేగల ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని జిఎం కార్యాలయంలో పలువురు ఉద్యోగులకు పెండింగ్ పదోన్నతులను అందజేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో ఎస్సీ,ఎస్టి ఉద్యోగస్తులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పరిష్కరిస్తామని తెలిపారు. గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న పదోన్నతులను పలువురు ఉద్యోగులకు యాజమాన్యంతో మాట్లాడి ఇప్పించడం జరిగిందని తెలిపారు. యాజమాన్యానికి,కార్మికులకు మధ్య వారధిలా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పనిచేస్తుందని తెలిపారు.కార్మికుల శ్రేయస్సు, అభివృద్ధి కొరకు నిరంతర శ్రమిస్తామని తెలిపారు. పదోన్నతులు సాధించడానికి సహకరించిన సింగరేణి ఎస్సీ,ఎస్టీ లైసెన్ ఆఫీసర్ కిరణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రాజేష్,లక్ష్మణ్, నర్సింగ రావు,శంకర్, మురళి,యుగేందర్,సాయి, మహేందర్,వెంకటేష్ పాల్గొన్నారు.

# పదవీ కాలం పొడిగింపుపై హర్షం

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి18 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్రంలో డిసిసిబి చైర్మన్లు,పిఎసిఎస్ చైర్మన్ల పదవీ కాలాన్ని 6 నెలలు పొడిగిస్తూ జీవో జారీచేసినందుకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర డిసిసిబి చైర్మన్లు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మెజారిటీ సీట్లు వచ్చేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి హామీ ఇచ్చారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసిన ఉమ్మడి నల్గొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఇతర జిల్లాల డిసిసిబి చైర్మన్లు ఉన్నారు.

# కార్మికులను విధుల నుంచి తొలగించడం దారుణం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే**

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 18 ( జనం సాక్షి)**



ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మికులను యజమాన్యం విధుల నుంచి తొలగించడం దారుణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే అన్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో గల ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో పనిచేస్తున్న 350 మంది కార్మికులను విధులనుంచి తొలగించడంతో మంగళవారం ఎంఆర్ఎఫ్ పరిశ్రమ వద్ద కార్మికులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం లేబర్ కమిషనర్ తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా దేశ్పాండే మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మికులను విధుల నుంచి తొలగించడం సరే అయింది కాదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిశ్రమలు పనిచేస్తున్న వారిని తొలగించడంతో వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తొలగించిన 350 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల ఆందోళన చేపడతామని వేయమాన్యానికి హెచ్చరించారు. ఆయన వెంట బిజెపి నాయకులు కొండాపురం జగన్, నాయకులు ఉన్నారు.



# పర్యావరణాన్ని నాశనం చేసే డంపింగ్ యార్డ్ మాకొద్దు

**ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా**

**నర్సాపూర్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి )**

పచ్చని అటవీ ప్రాంతంలో పల్లెల్లో పర్యావరణాన్ని కలుషితం చేసే డంపింగ్ యార్డ్ మాకొద్దని ప్రముఖ వ్యాపారి వేత పైడి శ్రీధర్ గుప్తా అన్నారు డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టొద్దని నర్సాపూర్ పట్టణంలో బస్టాండ్ వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండవ రోజుకు చేరింది ఈ రిలే నిరాహార దీక్షకు ప్రముఖ వ్యాపారి వేత పైడి శ్రీధర్ గుప్తా హాజరై సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ అడవులు పచ్చని చెట్లతో కళకళలాడుతాయని అన్నారు అటువంటి అడవిలో డంపింగ్ యార్డ్ నిర్మించి ఈ ప్రాంతాన్ని కలుషితం చేయడ సరైంది కాదన్నారు ఎట్టి పరిస్థితిలో డంపింగ్ యార్డ్

నిర్మాణం చేపట్టనివ్వొద్దని ఆయన పిలుపునిచ్చారు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు పంబల్ల బిక్షపతి లక్ష్మణ్ తాళ్ల జనార్దన్ గౌడ్ రిజ్వాన్ శంకర్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని మరోసారి గెలిపించండి

**టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి**

**చేర్యాల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**



: ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ, అధ్యాపకుల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. చేర్యాల మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఉపాధ్యాయులను కలిసి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. 2019 లో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతు ఎమ్మెల్సీగా ఎన్నికైన అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ, అధ్యాపకుల గొంతుగా నిరంతరం పనిచేశారని, ఉపాధ్యాయుల పక్షాన నిలబడి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణ కొరకు అటు శాసనమండలిలోనూ, ఇటు బయట తన శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ సాధించడంలో అత్యంత క్రియాశీలకమైన పాత్ర పోషించాడని తెలిపారు. తన నియోజకవర్గ అభివృద్ధి నిధులు కింద ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తాన్ని పాఠశాలలకు, కళాశాలలకు అవసరమైన భవనాలు నిర్మాణానికి పూర్తిస్థాయిలో కేటాయించడమే కాకుండా సకాలంలో వినియోగించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడండి అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని, ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యా రంగంలో భాగస్వాములై, వ్యవస్థ నిర్మాణం కోసం ఎన్నో పోరాట కార్యక్రమాలు చేసిన ఖమ్మం- నల్గొండ- వరంగల్ శాసనమండలి నియోజకవర్గంలో అలుగు బెల్లు నర్సిరెడ్డిని, కరీంనగర్ శాసనమండలి ఎన్నికలలో వై.అశోక్ కుమార్ గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఉపాధ్యాయ ,అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాంరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్

కుమార్, యూఎస్పిసి భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు పి. వెంకటరమణ, పిల్లి రాజు, పి.హనుమారెడ్డి, బి.చంద్రారెడ్డి, ఎల్. శ్రీనివాస్ రెడ్డి, ఎ.సుధాకర్, ఎమ్. ఐలయ్య, పి. కొండల్ రెడ్డి, బి. నరహరి, డి.శ్రీనివాస్ రెడ్డి, ఎం.స్వరూప రాణి, కె. గోవిందరాజులు, కాటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇస్తే.. పీఆర్సీ, డీఏల కోసం కొట్లాడుతా..

- జీపీఎఫ్ మంజూరుకు కృషి చేస్తా..
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలా చూస్తా
- మెడికల్, సరెండర్ బిల్స్ వచ్చేలా పోరాడుతా
- బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య



**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీగా తనకు ఒక్క చాన్స్ ఇస్తే ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై మండలిలో గళమెత్తుతానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య తెలిపారు. జులై 2023 నుంచి అమల్లోకి రావాల్సిన కొత్త పీఆర్సీపై రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, ప్రభుత్వం ఇప్పటి వరకు కనీసం చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. ఈ మేరకు మంగళవారం పలు ఉపాధ్యాయ సంఘాలకు చెందిన సభ్యులు హైదరాబాద్‌లో మల్క కొమరయ్యను కలిసి పెండింగ్ డీఏలు, పీఆర్సీ, బకాయిబిల్లుల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తనకు సంపూర్ణ మద్దతు తెలిపేందుకు వచ్చిన టీచర్లకు ధన్యవాదాలు తెలిపిన మల్క కొమరయ్య.. ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. మండలిలో టీచర్ల సమస్యలపై కచ్చితంగా సర్కారుతో పోరాడుతానని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను, విద్యా రంగంలో పేరుకుపోతున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. జీపీఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్ లు, సరెండర్ లీవ్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో.. ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని, రెండేళ్ల క్రితం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇంకా అందకపోవడం దారుణమని అన్నారు. సకాలంలో అందాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇన్ టైంలో అందక తీవ్ర మానసిక ఆందోళన గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలన్నారు.

**కొత్త పీఆర్సీ ఇప్పటివరకు రాలే..**

జులై 2023 నుంచి అమల్లోకి రావాల్సిన కొత్త పీఆర్సీ ఇప్పటి వరకు రాలేదని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గుర్తు చేశారు. తెలంగాణ తొలి పీఆర్సీ సందర్భంగా గత ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని, 33 నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించకుండా మొండిచెయ్యి చూపిందన్నారు. పే రివిజన్ కమిషన్ చేసిన.. శిశు సంరక్షణ సెలవులు పెంపు, 20 ఏండ్ల సర్వీస్‌కే పూర్తి పెన్షన్, అలవెన్సుల పెంపు వంటి కీలక సిఫారసులను గత సర్కారు అమలు చేయలేదని మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, వీటిపై మండలిలో బలంగా కొట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చెల్లిస్తున్న ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఏ)లో ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించాలన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మూలవేతనంపై 10 శాతం, గరిష్ఠంగా రూ.8000 రిమోట్ అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని శాఖల్లోని ఉద్యోగులకు ఏటా 30 సంపాదిత సెలవులు మంజూరు చేస్తూ, టీచర్లకు వెకేషన్ డిపార్ట్‌మెంట్ అని ముద్రవేసి కేవలం ఆరు మాత్రమే ఇవ్వడం దారుణమన్నారు. వాటిని పదకొండుకి పెంచేందుకు కృషి చేస్తానని మల్క కొమరయ్య హామీ ఇచ్చారు. నగదు రహిత వైద్యానికి గత ప్రభుత్వం ఉత్తర్వులిచ్చి కూడా పథకాన్ని అమలు చేయలేదని, సత్వరం క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ విధివిధానాలు ఖరారు చేసి అమల్లోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల దృష్ట్యా కనీసం 40 శాతం ఫిట్మెంట్ ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహా చాలా రాష్ట్ర ప్రభుత్వాలు 2016 నుంచే రూ.20 లక్షలు రిటైర్మెంట్ గ్రాట్యుటీ చెల్లిస్తుంటే.. తెలంగాణలో కేవలం రూ.16 లక్షలు మాత్రమే ఇస్తున్నారని, ఈ మొత్తాన్ని రూ.28 లక్షలకు పెంచాలని మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, అధ్యాపకులు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. మండలిలో వారి సమస్యలపై పోరాటం చేస్తానని ఆయన వెల్లడించారు.

## నకిలీ సర్టిఫికెట్‌తో చలామణి అవుతున్న ఏఈఓ అరెస్ట్




- త్వరలో పూర్తి సమాచారంతో వెల్లడిస్తాం : సీఐ శీను

**గద్వాల్ రూరల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మల్దకల్ మండలంలో ఏఈవోగా నకిలీ సర్టిఫికెట్లతో ఐదేళ్లుగా విధులు నిర్వహించిన వ్యక్తిపై పట్టీ పట్టనట్టుగా ఉన్నతాధికారులు. గత సంవత్సరం పొలం లేని రైతుల పేరుతో రైతుబంధు డబ్బులు తీసుకున్నట్టు గద్వాల వ్యవసాయ అధికారులపై ఆరోపణలు కూడా వచ్చాయి.నేడు నకిలీ ధృవ పత్రాలు వెలుగులోకి రావడంతో వ్యవసాయ అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది.నకిలీ సర్టిఫికెట్‌తో ఓ వ్యక్తి జోగులాంబ గద్వాల జిల్లా నందు విధులు నిర్వహించినట్టు గతేడాది రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు ఫిర్యాదు చేసినట్టు సిఐ తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని సదరు వ్యక్తి అజ్ఞాతంలో ఉన్నట్టు నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నాడని నమ్మదగిన సమాచారం అందడంతో సోమవారం అక్కడ నుండి తీసుకొచ్చినట్టు తెలిపారు.ఈ నకిలీ సర్టిఫికెట్ తయారీ ముఠాలో ఎంతమంది ఉన్నారు అనే కోణంలో విచారిస్తున్నామని వారి వివరాలు త్వరలో తెలియజేస్తామని సీఐ శ్రీను తెలిపారు.

## కంది పంచాయతీ కార్యదర్శి రేఖ సస్పెండ్

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా కంది మండలం తూనికల తండా పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి తన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా సదాశివపేట మండలంలోని వెల్టూర్ గ్రామపంచాయతీ విధులు నిర్వహించిన సమయంలో రూ.4 లక్షలు దుర్వినియోగం చేసినందుకు కంది పంచాయతీ కార్యదర్శి రేఖను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి ఉత్తర్వులు జారీ చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యంన్ని పట్టుకున్న ఘటన మండలంలోని చోటు చేసుకుంది. ములకనూరు ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.సోమవారం భీమదేవరపల్లి మండలం కేంద్రంలోని సమ్మక్క ఎక్స్ రోడ్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా బొలెర వాహనం తనిఖీ చేశారు.దాంట్లో 10 క్వింటాళ్ల రోషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు.ములకనూరు గ్రామానికి చెందిన కస్తూరి శివప్రసాద్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

## చేతి పనులపై మూడు రోజుల వర్క్ షాప్



**హయత్‌నగర్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15/02/2025 నుండి 18/02/2025 వరకు మహిళా సాధికారత సెల్, సాంస్కృతిక కమిటీ, పిడిలైట్ పరిశ్రమల సహకారంతో కళలు, చేతిపనులపై 3 రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఆర్ట్ ఇన్‌స్ట్రక్టర్ కొండా కీర్తి విద్యార్థులకు వివిధ కళారూపాలను బోధించారు. వర్క్‌షాప్‌లో విద్యార్థులు బోహో గ్లాస్, పెయింటింగ్ టై %డ% డై, ఫోటో ఫ్రేమ్‌లు, టీ కోస్టర్‌లను నేర్చుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు విద్యార్థులను, నైపుణ్యం ఆధారిత వర్క్‌షాప్ నిర్వహించిన వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది, మహిళా అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈరన్నను బస్సే ఢీ కొట్టింది..?

- కుటుంబసభ్యులు ఆరోపణ



**మల్దకల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం శేషంపల్లి సమీపంలోని సోమవారం జరిగిన మోటార్ సైకిల్ బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో మద్దెలబండ గ్రామం చెందిన ఈరన్న అక్కడికక్కడే మృతి చెందాడు.ఈరన్నను ఆర్టీసి బస్సు ఢీకొట్టడం వల్ల మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. నిరుపేద కుటుంబంలో కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో ఉన్నారు. ఈరన్న కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మంగళవారము పోలీస్ స్టేషన్ వద్ద కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కలిసి ఆందోళన చేపట్టారు.శవానికి పోస్టుమార్టం నిర్వహించకుండా గ్రామస్తులు మధ్యాహ్నం వరకు పోలీస్ స్టేషన్ వద్ద ఉండిపోయారు. అనంతరం పోలీసులు గ్రామస్తులను శాంతింపజేశారు.బస్సు డ్రైవర్ బుచ్చన్నపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.మల్దకల్ మండలంలోని ఇప్పటికే ముగ్గురు బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో మృత్యువాతగా పడగా ఇప్పటివరకు బాధితులకు న్యాయం జరగలేదని బాధితులు, కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు.ఆర్టీసీ బస్సులు కూడా ఎలాంటి శిక్షణ లేని డ్రైవర్లతో ప్రైవేట్ ఆర్టీసీ బస్సులను నడుపుతున్నడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.బాధితుల కుటుంబాలకు ఎలాంటి నష్టపరిహారం కూడా చెల్లించకపోవడంతో బాధితులు ఏమి చేయలేకపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## మానవత్వం మంట కలిసింది




**పాపన్నపేట, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** కట్టుకున్న భర్తను భార్య అల్లుడితో కలిసి కడ తెర్చింది.సమాజంలో మానవత్వం మంట కలిసింది.ఈ విషాద ఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో వెలుగు చూసింది.స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి.బాచారం గ్రామానికి చెందిన కర్రెల ఆశయ్య(45) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈనెల 15న పొలం వద్ద కింద పడ్డాడు.కాలుకు,నడుముకు గాయమైంది.నడువలేని స్థితిలో ఉన్న అతను ఏ పని చేయలేడని ఆస్పత్రికి డబ్బులు ఖర్చు అవుతాయని భార్య శివమ్మ భావించింది.అల్లుడు రమేష్ తో కలిసి ఆదివారం అర్ధరాత్రి సమయంలో టవల్ తో గొంతుకు ఉరి బిగించి హత్య చేశారు.సహజంగా మరణించాడని బంధువులకు నమ్మించారు.బంధువుల,గ్రామస్థులు ఇంటి వద్దకు వచ్చి అనుమానంతో ఆశయ్య గొంతు వద్ద చూడగా కమిలిన గాయం కనిపించింది.అంత్యక్రియలు చేయకుండా అలాగే వారిని నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. రాత్రి సమయంలో పోలీసులకు విషయం తెలుపడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరి గంగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ మంగళవారం సిబ్బందితో బాచారంలో పరిస్థితిని పరిశీలించారు.

## అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టాపనకు సహాయం



**తాండూరు, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టాపనకు బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తమవంతు సహాయం అందజేశారు. మంగళవారం పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కందనెల్లి గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టాపనకు చేయుత నందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తమవంతుగా సహాయం అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** పదోన్నతి బాధ్యతను పెంచుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా కామారెడ్డి , సిద్దిపేట జిల్లాలకు కేటాయించడం జరిగింది. పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా కలెక్టర్కు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ రెవిన్యూ ఉద్యోగులను ఉద్దేశించి పలు సూచన చేస్తూ పదోన్నతి బాధ్యతను పెంచుతుందని వృత్తినే దైవంగా భావించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయంలో 04 జిల్లాలో వివిధ కార్యాలయంలో పనిచేస్తున్న 11 మందికి జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి లభించగా, కామారెడ్డి సిద్దిపేట జిల్లాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ పదోన్నతి పొందిన ఉద్యోగులు ఉన్నారు.

## ప్రేమ మోసం భయంతో బిడ్డను వదిలిన తల్లి..!



**అల్వాల్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** అల్వాల్ వెంకటాపురం ప్రాంతంలోని పోచమ్మ గుడి వద్ద వదిలిపెట్టబడిన పసివాడి కేసులో పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగుచూశాయి. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా బిడ్డ తల్లిని గుర్తించిన అధికారులు ఆమెను ప్రశ్నించగా, ప్రేమ మోసం, భయంతో తీసుకున్న నిర్ణయం వెనుక ఉన్న అసలు కథ బయటపడింది. వివరాల్లోకి వెళ్తే, యువతి తన ప్రియుడిని నమ్మి అతనితో జీవితాన్ని గడిపేందుకు సిద్ధమైంది. అయితే, అనుకోకుండా తాను చేసిన తప్పు వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం. తాను గర్భవతిగా మారిన విషయం తెలియకుండానే ప్రియుడు తనతో కలిసి ఉంటానని చెప్పినట్లు ఆమె తెలిపింది. కానీ, బిడ్డ పుట్టిన తర్వాత ఆ విషయం బయటికి వస్తే సమాజం చిన్నచూపు చూస్తుందని భయపడి, తాను పెంచలేనని భావించింది. ఇప్పుడు అసలు ప్రశ్న%ొ% ఆ యువతి ప్రియుడు తన బాధ్యతను స్వీకరిస్తాడా? పెళ్లి చేసుకుంటాడా? లేక ఆమె ఒంటరేనా? ఇదే విషయంలో పోలీసులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు. తల్లి తిరిగి బిడ్డను తీసుకుంటుందా? లేక చిన్నారి భవిష్యత్తు ప్రభుత్వ సంరక్షణలో కొనసాగుతుందా అన్నది త్వరలో తేలనుంది. ఈ ఘటన సమాజంలో ఒంటరిగిన తల్లుల బాధలను, మోసపోయిన ప్రేమ కథల వాస్తవాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది.

## నక్ష పైలెట్ ప్రాజెక్టు హెలికాప్టర్ ద్వారా సర్వే నేటి నుంచి ప్రారంభం




**కొడంగల్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** టౌన్ సర్వే ప్రయోజనాలు నక్ష పథకం కింద (డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడర్నిసన్ ప్రోగ్రాం ప్రాజెక్టు ద్వారా భారతదేశవ్యాప్తంగా 152 పట్టణ స్థానిక సంస్థలు పైలెట్ టౌన్ సర్వే ప్రోగ్రాం కోసం ఎంపిక చేయబడ్డాయి.అందులోతెలంగాణ రాష్ట్రంలో 10 పట్టణ స్థానిక సంస్థలు (%ఖాదీం%) ఎంపిక చేయబడ్డాయి, అందులో కొడంగల్ మున్సిపాలిటీ కూడా ఉంది కావున ఈ సర్వే 19-02-2025 నుండి హెలికాప్టర్ ద్వారా నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ సర్వే ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రతి అంగుళం భూమిని జియో కార్డినెట్స్ సహాయంతో సర్వే చేయడం జరుగుతుంది అన్నారు.కొడంగల్ పట్టణ కేంద్రంలో మంగళవారం ఎలిపాడ్ వద్ద అధికార్లు ,పట్టణ ప్రజలతో సమావేశము ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో విస్తృత స్థాయిలో సర్వే చేసి ఇల్లు భవనాలు ఇతర నిర్మాణాల వివరాలను చేకరించేందుకు రంగం సిద్ధమైందని తెలిపారు.సర్వే ఆఫ్ ఇండియాలో తీసిన ఫోటోలో భూమి మీద ఏమైనా తప్పు సర్వే లు ఉంటే ల్యాబ్ లో రికార్డు అవుతుందని తెలిపారు.సర్వే డిపార్ట్మెంట్ , రెవెన్యూ డిపార్ట్మెంట్, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ వీళ్ళందరూ గ్రూపులుగా ఏర్పడి ప్రతి ఇంటి దగ్గర వెళ్లి మ్యాపింగ్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటారు.నక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.వివరాలు సేకరించిన తర్వాత ప్రాపర్టీ కార్డులు జారీ చేయడం జరుగుతుంది అన్నారు.

## భారీ విస్తరణ దిశగా మాజిల్లానిక్ క్లౌడ్ ప్రణాళిక



**ఖైరతాబాద్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఐటీ సేవల సంస్థ మాజిల్లానిక్ క్లౌడ్ తెలంగాణలో భారీ ఎత్తున కార్య కలాపాలు విస్తరించేందుకు సిద్ధమవుతోందని మా జిల్లానిక్ క్లౌడ్ సంస్థ ఎండీ, గ్లోబల్ సీఈవో జోసెఫ్ సుధీర్ తుమ్మా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళ వారం నగరంలోని ఓ హెూటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. మాజిల్లానిక్ క్లౌడ్ సుమారు రూ.400 కోట్లతో కంపె నీలను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోందని చెప్పారు. ఐటీ, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇం టెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డెవాప్స్, ఈ-సర్వీయ లెన్స్ వంటి విభాగాల్లో ఈ కొనుగోళ్లు చేపట్టనున్న ట్లు వివరించారు. సంస్థ రూ.200 కోట్లతో ఒక కంపెనీని కొనుగోలు చేయనుండగా జూలై నాటికి మరో రూ.150 కోట్లతో మరో కొనుగోలును చేపట్ట నున్నట్లు సుధీర్ వెల్లడించారు. వీటితో పాటు మిగి లిన మొత్తంతో మరో నాలుగైదు చిన్న కంపెనీలను చేజిక్కించుకోవాలని తాము భావిస్తున్నట్లు చెప్పా రు. ప్రస్తుతం కంపెనీకి చెందిన అన్ని విభాగాల్లో దాదాపు 1,600 మంది ఉద్యోగులు ఉన్నారని, వచ్చే రెండేళ్లలో అదనంగా 3,500 నియామకాలు చేపట్టడం ద్వారా మొత్తం ఉద్యోగుల సంఖ్య 5 వేలకు పైగా చేరుకుంటుందని చెప్పారు. కాగా కంపెనీ అనుబంధ సంస్థ స్కాన్ డ్రోన్ ఈ మధ్యనే కార్గోమ్యాక్స్ 200కే హెచ్‌సీ డ్రోన్‌ను ఆవిష్కరిం చిందని సుధీర్ తెలిపారు. ఈ డ్రోన్ 200 కిలోల వరకు పేలోడ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాగా మాజిల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ఇటీవల నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో(ఎన్ఎస్ఈ) లిస్టయిందని అన్నారు.

# ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్




## ఎల్ఐసీ కొత్త పెన్షన్ స్కీమ్.. నేటి నుంచే షురూ..

## ఒక్కసారి కడితే నెల నెలా పింఛన్!

మరో కొత్త పెన్షన్ ప్లాన్ తీసుకొచ్చింది లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. సోమవారమే ఈ స్కీమ్ లాంచ్ చేయగా మంగళవారం నుంచి సేల్స్ ప్రారంభించింది. ఇందులో చేరిన తర్వాతి నెల నుంచే పెన్షన్ వచ్చేలా అవకాశం ఉందని ఎల్ఐసీ తెలిపింది. మరి ఆ స్కీమ్ గురించి పలు విషయాలు తెలుసుకుందాం.

(జనంసాక్షి):దేశీయ అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) తమ కస్టమర్ల కోసం మరో కొత్త పాలసీ తీసుకొచ్చింది. ఈసారి గ్యారెంటీ పెన్షన్ అందించే సరికొత్త ప్లాన్ లాంచ్ చేసింది. అదే ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్. ఆకర్షణీయమైన ఫీచర్లతో ఈ స్కీమ్ రూపొందించినట్లు ఎల్ఐసీ తెలిపింది. ఈ కొత్త ప్లాన్‌ను ఫిబ్రవరి 17వ తేదీ సోమవారం రోజు లాంచ్ చేయగా ఫిబ్రవరి 18వ తేదీ నుంచి సేల్స్ మొదలుపెడుతున్నట్లు తెలిపింది. పదవీ విరమణ పొందిన వారి అవసరాలను తీర్చే విధంగా ఈ ప్లాన్ తీర్చిదిద్దినట్లు పేర్కొంది.ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్ అనేది ఒక నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్, ఇండివిడ్యువల్/ గ్రూప్, సేవింగ్స్, తక్షణ యాన్యుటీ ప్లాన్. భారతీయ పెన్షన్, రిటైర్మెంట్ సేవింగ్స్ విభాగంలో ఈ కొత్త ప్లాన్ విప్లవాత్మకంగా మారుతుందని ఎల్ఐసీ పేర్కొంది. పదవీ విరమణ కోసం పొదుపు చేసుకునేందుకు సురక్షితమైన మార్గంగా ఈ ప్లాన్ ఉంటుందని తెలిపింది. సురక్షితమైన రిటైర్మెంట్, పెన్షన్ ప్లాన్స్ కోసం రోజు రోజుకు డిమాండ్ పెరుగుతున్న క్రమంలో ఈ డిమాండ్లను తీర్చేందుకు ప్రత్యేకంగా రూపొందించి డొమెస్టిక్ మార్కెట్లోకి ఫిబ్రవరి 18, 2025న అందు బాటు లోకి తెస్తున్నట్లు తెలిపింది.
ఎల్ఐసీ పెన్షన్ ప్లాన్ అనేది ఫైనాన్షియల్ సెక్యూరిటీ, మార్కెట్ కాన్ఫిడెన్స్, ఆదాయం, తక్షణ యాన్యుటీ వంటి ఎన్నో రకాల బెనిఫిట్స్ అందిస్తోంది. పాలసీదారుల అవసరాలను తీర్చే విధంగా రూపొందించిన క్రమంలో ఇతర పెన్షన్ ప్లాన్లతో భిన్నంగా ఉంటుంది. ఇందులో అత్యంత ముఖ్యమైన పాయింట్ తక్షణ యాన్యుటీ ప్లాన్. అంటే ఈ పాలసీ తీసుకున్న తర్వాతి నెల నుంచే పెన్షన్ వచ్చేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. పదవీ విరమణ తర్వాత ఇది ఆర్థిక భద్రతను, భరోసాను కల్పిస్తుంది. ఇందులో ఒకసారి పెట్టుబడి పెడితే సరిపోతుంది.
ఆ తర్వాత నెల నెలా చేతికి పెన్షన్ వస్తూనే ఉంటుంది. పదవీ విరమణ సమయంలో ఇలా స్థిరమైన, రెగ్యులర్ ఆదాయం అనేది ఆర్థిక భరోసా ఇవ్వడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్ ప్లాన్. అంటే కంపెనీ లాభ నష్టాలతో దీనికి సంబంధం ఉండదు.

# డిపాజిట్లు చేసేవారికి శుభవార్త.. ఇక రూ. 5 లక్షలకు మించి..



## నిర్మలమ్మ సమక్షంలోనే కీలక ప్రకటన!

(జనంసాక్షి):ఇటీవలి కాలంలో బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే వారి సంఖ్య పెరిగిపోయిందని చెప్పొచ్చు. ఇక్కడ బ్యాంకుల్లో రూ. 5 లక్షల వరకు డిపాజిట్లకు డీఐసీజీసీ బీమా అందిస్తున్న సంగతి తెలిసిందే. అంటే అప్పుడు బ్యాంక్ ఏదైనా అనుకోని సంక్షోభంలో చిక్కుకుపోయి నా.. రూ. 5 లక్షల వరకు డిపాజిట్ సొమ్మును తిరిగే పొందే వీలుంటుంది. ఇప్పుడు ఈ మొత్తాన్ని మరింత పెంచేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని తెలిపింది.

**డిపాజిట్ ఇన్సూరెన్స్**


బ్యాంకుల్లో చాలా మంది ఎఫ్‌డీ చేస్తుంటారు. ఇది సురక్షితమనే అంతా నమ్ముతుంటారు. అయితే అన్ని బ్యాంకు ల్లో అలా ఉండదు. ఎక్కువ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సురక్షితంగా ఉంటుందని చెప్పొచ్చు. ఇక చిన్న చిన్న స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల్లో డబ్బు భద్రమేనా? అంటే కచ్చితంగా చెప్పలేం. ఇంకా కొన్ని సార్లు అనుకోని పరిస్థితుల్లో బ్యాంకులు దివాలా తీసే ప్రమాదం పొంచి ఉంటుంది. అయితే బ్యాంకు దివాలా తీస్తే.. అప్పుడు అందులోని ఖాతాదారుల డబ్బుల పరిస్థితి ఏంటి..? మరి అప్పుడు మొత్తం డిపాజిట్ చేసిన డబ్బులు పోయినట్లేనా.. దీనికి సమాధానం తెలుసుకుందాం.కస్టమర్ బ్యాంకులో దాచుకున్న డబ్బులపై బీమా రక్షణ ఉంటుంది. ఏదైనా పరిస్థితుల్లో బ్యాంక్ మూతబడ్డా.. బ్యాంక్ దివాలా తీసినా.. అప్పుడు పరిహారం కింద గరిష్టంగా రూ. 5 లక్షలు అందుతుంది. అంటే మీరు ఆ బ్యాంకులో ఎంత దాచుకున్నా రూ. 5 లక్షల వరకే వస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలోని డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఈ ఇన్సూరెన్స్ ఇస్తుంది. అందుకే రూ. 5 లక్షల వరకు మాత్రం ఎలాంటి ఆందోళనా అవసరం లేకుండా డిపాజిట్ చేయొచ్చు. ఆపైన చేయాలనుకుంటే.. మీ భార్య లేదా పిల్లల పేరిట డిపాజిట్ చేయడం ఉత్తమం.అయితే.. రూ. 5 లక్షలకు మించి డిపాజిట్ చేసినవారికి కూడా ఇబ్బందుల్లేకుండా ఉండేందుకు చూస్తోంది కేంద్ర ప్రభుత్వం. తాజాగా బ్యాంక్ ఎఫ్‌డీకి వర్తించే ఈ బీమా గరిష్ట పరిమితిని రూ. 5 లక్షల నుంచి పెంచేందుకు కేంద్రం కృషి చేస్తోంది. తాజాగా దీనిపై కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం. నాగరాజు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రతిపాదనను కేంద్రం పరిశీలనలో ఉందని అన్నారు. ఇటీవల ముంబైకి చెందిన న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంకు మోసం బహిర్గతమైన తరుణంలో ఇలా కొద్దిరోజుల్లోనే డిపాజిట్ ఇన్సూరెన్స్ లిమిట్ పెంపు గురించి చర్చలు జరుగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం.

# 2 నెలల కనిష్టానికి డాలర్..

## బంగారం ధరల్లో భారీ మార్పు..

## ఇప్పుడు అందరి దృష్టి దీనిపైనే..!

(జనంసాక్షి):బంగారం ధరలుకొద్దిరోజులుగా గోల్డ్ రేట్లు విపరీతంగా పెరుగుతున్న సంగతి తెలిసిందే. దీనికి ఎన్నో కారణాలు దోహదం చేశాయి. ముఖ్యంగా.. అంతర్జాతీయంగా సంక్షోభం, సంక్లిష్ట సమయాల్లో బంగారాన్ని సురక్షిత పెట్టుబడి సాధనం గా భావిస్తుంటారు. దీంతో ఇక్కడ పెట్టుబడులు పెరిగి రేట్లు పెరుగుతుంటాయి. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కఠిన నిర్ణయాలు తీసుకుంటుండగా ఇదే వాణిజ్య యుద్ధానికి దారితీస్తుందేమోనన్న భయాలు కూడా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఇప్పటికే పలు టారిఫ్స్ ప్రకటించిన ట్రంప్.. ఇంకా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించారు. ఇదే బంగారం ధరలు పెరిగేందుకు కారణంగా నిలుస్తోంది.ఈ నేపథ్యంలో.. గత వారం బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయిలకు చేరిన సంగతి తెలిసిందే.



ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2940 డాలర్లపైకి చేరింది. ఇదే జీవన కాల గరిష్టం. అయితే.. అప్పటికే భారీగా పెరగ్గా.. ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్ చేసుకున్నారు. దీంతో గత వారం ఆఖరి సెషన్లో ఒక్కసారి గా భారీగా దిగొచ్చాయి. స్పాట్ గోల్డ్ రేటు 50 డాలర్లకుపైగా తగ్గి మళ్లీ 2880 డాలర్ల లెవెల్స్‌కు చేరింది. దేశీయంగా కూడా ఇక్కడ భారీగా తగ్గిన సంగతి తెలిసిందే.




# 'ఎక్స్‌ప్రెస్' పర్సనల్ లోన్..

## 10 సెకన్లలో చేతికి రూ.40 లక్షలు..

(జనంసాక్షి): హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బంపర్ ఆఫర్ అందిస్తోంది. చాలా వేగంగా రూ.40 లక్షల వరకు వ్యక్తిగత రుణం అందిస్తోంది. ఎక్స్‌ప్రెస్ పర్సనల్ లోన్ పేరుతో ఈ రుణాలు మంజూరు చేస్తోంది. మరి మీరు కూడా పొందాలంటే ఎక్స్‌ప్రెస్ పర్సనల్ లోన్ ప్రాసెస్ ఇప్పుడే తెలుసుకోండి మరి. విద్య, వైద్యం, ఇంటి కొనుగోలు వంటి వాటి కోసం పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతాయి. అత్యవసరంగా ఆర్థిక అవసరం ఏర్పడినప్పుడు బ్యాంకుల్లో పర్సనల్ లోన్ తీసుకుంటారు. తమ కస్టమర్లకు ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వేగంగా పర్సనల్ లోన్ మంజూరు చేసేందుకు కొత్త విధానం అమలులోకి తీసుకొచ్చింది. ఎక్స్‌ప్రెస్ పర్సనల్ లోన్ పేరుతో వేగంగా, ఈజీగా రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపింది. మీ క్రెడిట్ స్కోర్, ఆర్థిక స్తోమతను బట్టి రుణ మంజూరు అనేది ఉంటుంది. ఎక్స్‌ప్రెస్ పర్సనల్ లోన్ ద్వారా రూ.40 లక్షల వరకు రుణాలు ఇస్తోంది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎక్స్‌ప్రెస్ పర్సనల్ లోన్ బెనిఫిట్స్..ఎలాంటి ఆస్తులు తనఖా పెట్టకుండా రూ.40 లక్షల వరకు లోన్ అందుకోవచ్చు. ప్రీఅప్రూవ్డ్ లోన్స్ కేవలం 10 సెకండ్లలోనే మంజూరు చేస్తున్నారు. విద్య, వైద్యం వంటి వివిధ అవసరాల కోసం ఈ పర్సనల్ లోన్ ఉపయోగించుకోవచ్చు. తమకు అనువైన విధంగా నెలవారీ ఈఎంఐలు ఎంచుకోవచ్చు. ఎక్స్‌ప్రెస్ పర్సనల్ లోన్ అనేది పూర్తిగా ఆన్‌లైన్ ప్రక్రియ. బ్యాంకుకు వెళ్లకుండానే లోన్ అప్లై చేసుకోవచ్చు. ఈ ఎక్స్‌ప్రెస్ పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు 10.85 శాతం నుంచి 24 శాతం మధ్య ఉన్నాయి. క్రెడిట్ స్కోర్ సహా పలు అంశాల ఆధారంగా వడ్డీ రేట్లు నిర్ణయిస్తారు. ప్రాసెసింగ్ ఫీజు గరిష్ఠంగా రూ.6,500 వరకు ఉంటుంది.

# అమెరికా ఫస్ట్ విధానంతో ..పట్టు బిగించే యత్నం

(జనంసాక్షి):వాషింగ్టన్:రెండోసారి ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచం మీద అమెరికా ఆధిపత్యం సాధించాలన్న పట్టుదల కనిపిస్తోంది. అక్రమ వలసదారులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయడం, సుంకాలు పెంచడం, వివిధ దేశాల్లో జోక్యం చేసుకోవడం వంటివన్నీ ఆయన దూకుడు వ్యవహారాన్ని కనబరుస్తున్నారు. వీసా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని చూస్తున్నాడు. తమగడ్డపై పిల్లను కంటే అమెరికా పౌరసత్వం రాకుండా ఆదేశాలు ఇచ్చారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా నిర్ణయాలు తీసుకుంటున్నాడు. మాటల్లో, చేతల్లో తన లక్ష్యం ఆధిపత్యం అన్నది స్పష్టంగా కనిపిస్తున్నది. ఎక్కడా కూడా అయన రాజీ ధోరణి వ్యక్తం చేయడం లేదు. సుంకాల తగ్గింపు కుదరదని మోడీకి మొహం మీదే చెప్పేశాడు. తన దేశ హితమే ముందు అన్న విధంగా అమెరికా ఫస్ట్ సిద్ధాంతాన్ని ప్రకటించుకున్నాడు.
అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింతగా బలోపేతం చేసేందుకు వాణిజ్యం మీద దృష్టి సారించినట్లుగా కనిపిస్తున్నది. ప్రధానంగా సుంకాల మీద దృష్టి కేంద్రీకరించాడు.




ఒకవైపు ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపాలని కోరుతూనే, గాజాపై కబ్జాకు ఉపక్రమించే పరిస్థితి చూస్తున్నాం. దశాబ్దాలుగా భారతదేశంలో ఇతర దేశాల జోక్యం అంగీకరించని ఇండియాకు చైనాతో ఉన్న వివాదం పరిష్కరిస్తామని కూడా పేర్కొన్నాడు. గతంలో ఒబామా కాలంలో ఇదే విషయం ప్రస్తావనకు వస్తే, అప్పటి పీఎం మన్మోహన్ సింగ్ సున్నితంగా తిరస్కరించారు. ఏ దేశంతోనైనా నేరుగా చర్చించి తన సమస్యను తాను పరిష్కరించుకునే సత్తా ఇండియాకు ఉందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'గాజా' మీద ఇజ్రాయెల్ యుద్ధాన్ని అక్కడి ప్రధాని నెతన్యాహును ఒప్పించి ఆపించానని చెప్పాడు. షరతుల ప్రకారం హమాస్ వద్ద, అటు ఇజ్రాయెల్ వద్ద ఉన్న ఇరుపక్షాల ఖైదీలను విడతలవారీగా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గాజా మీద యాజమాన్య హక్కు తనకు ఉంటుందని అక్కడ సముద్రపు ఒడ్డున రిసార్టులు, ఇతర ఏర్పాట్లు చేస్తామని, అందుకు గాజాను ఖాళీ చేయాలని ట్రంప్ తెలిపాడు. ట్రంప్ ప్రకటన నెతన్యాహుకు ఆమోదమే. ఎందుకంటే గాజా నుంచి జనాన్ని ఖాళీ చేయించడమే ఆయన లక్ష్యం. ఇక్కడ వీరిద్దరి ఉద్దేశం ఒక్కటే అని తేలిపోయింది. క్రమంలో హమాస్ తమ వద్ద ఉన్న, అఖరి ఆయుధమైన ఖైదీల విడుదల విషయంలో కొంత ఆలస్యం చేయడమేకాక యుద్ధం, దాడులు మళ్ళీ గాజా ఖాళీ చేయించే విషయంలో నెతన్యాహు, ట్రంప్ కలిసి దాడి చేసే అవకాశం ఉందని అప్రమత్తం అవుతున్నట్టు కనిపిస్తోంది. మరోవైపు తాము గాజా విడిచి ఎటు పోతామని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరి 15న హమాస్ నిర్బంధంలో ఉన్న ఇజ్రాయెల్ ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ వార్నింగ్ జారీ చేశాడు. దీంతో మళ్ళీ గాజా మీద దాడి తప్పదా అనే పరిస్థితి నెలకొన్నది.కొన్నిచోట్ల దాడులు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే గాజాలో పాలస్తీనీయులు వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. 92 శాతం గృహాలు, 70 శాతం పెద్ద భవనాలు, ఆసుపత్రులు నేలమట్టం అయ్యాయి. నిరాశ్రయులు ఉండడానికి షెల్టర్ లేదు. గాజా పునర్‌నిర్మాణానికి పదిహేను ఏండ్లకు పైగా పడుతుంది. అయితే, యుద్ధం, బాంబుల వల్ల భూమి పనికి రాకుండా అయ్యిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో గాజాను కబ్జా చేసే పనిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నాడు. అయితే, తాజాగా ట్రంప్ మాటలను చైనా ఖండిస్తూ ముమ్మాటికీ గాజా పాలస్తీనా ప్రజలదే అని పేర్కొంది. ట్రంప్ ఆలోచన ప్రపంచ దేశాలలోని మెజారిటీ ప్రజలు విమర్శిస్తున్నారు. మొత్తానికి ట్రంప్ వ్యవహారం ప్రపంచంపైన ఆధిపత్యం సాధించే దిశగా కొనసాగుతోంది. వాణిజ్యంలోనూ అమెరికా నవంబర్ వన్?గా రాణించాలని తహతహలాడు తున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు ఏం చేస్తాయో వేచిచూడాలి.

# బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్ ఓ ఉగ్రవాది

## దేశానికి తిరిగి వస్తా..ప్రతీకారం తీర్చుకుంటా

## కార్యకర్తలకు మాజీ ప్రధాని హసీనా ఓదార్పు



ఢాకా(జనంసాక్షి): బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఓ ఉగ్రవాది అంటూ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలు చేశారు. అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఓ బహిరంగ కార్యక్రమంలో.. హసీనా జూమ్‌కాల్ ద్వారా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. తాను బంగ్లాకు తిరిగి వస్తానని, పార్టీ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. 'అవామీ లీగ్ పార్టీ నాయకులు ఓపికగా.. ఐక్యంగా ఉండాలి. నేను నా దేశానికి తిరిగి వస్తా. పార్టీ కార్యకర్తల మృతికి ప్రతీకారం తీర్చుకుంటా. గతంలో మాదిరిగానే అందరికీ న్యాయం చేస్తా. జులై– ఆగస్టుల్లో జరిగిన నిరసనల్లో మరణించినవారు పోలీసుల కాల్పుల కారణంగా చనిపోలేదు. ఇప్పుడు పోస్టుమార్టం నిర్వహిస్తే నిజాలు రుజువు అవుతాయి. విద్యార్థులు చేసిన ఆందోళనలకు అనేకమంది పోలీసులు, అవామీ లీగ్ కార్యకర్తలు, విద్యావంతులు, కళాకారులు హత్యకు గురయ్యారు. అయినా యూనస్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. దేశాన్ని నడపడంలో తనకు ఎలాంటి అనుభవం లేదని గతంలోనే ఆయన అంగీకరించారు. అన్ని విచారణ కమిటీలను రద్దు చేసి దేశాన్ని నాశనం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై, అధికారులపై దాడులు చేయడం యూనస్ అసమర్థతకు నిదర్శనం. ప్రణాళికతోనే నా తండ్రి నివాసాన్ని నాశనం చేశారు. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా.. అల్లర్లు ఆగలేదు. దేశ ఆర్థికవ్యవస్థ సంక్షోభంలో ఉంది. శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి, ప్రజల భద్రత ప్రమాదంలో ఉంది. ఈ ఉగ్రవాద ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి' అని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆందోళనల్లో మృతిచెందిన పలువురు పోలీసుల కుటుంబాలతో హసీనా మాట్లాడారు.
బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో
హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈక్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. మరోవైపు.. యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్ హంట్‌ను ప్రారంభించింది. దేశాన్ని అస్థిరపరిచే కుట్రదారులను, చట్ట ఉల్లంఘనలకు పాల్పడేవారే
లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేస్తున్నట్లు బంగ్లా హోం మంత్రి తెలిపారు. ఇక, హసీనా ప్రభుత్వంలో పనిచేసిన 41 మంది పోలీసు అధికారులను సోమవారం బంగ్లా ప్రభుత్వం అరెస్టు చేసింది. విద్యార్థుల ఆందోళన సమయంలో వారిని అణచివేశారంటూ 1059 మంది పోలీసు అధికారులను, సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించింది.

# హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్‌ను దొంగించిన ఇన్ఫోసిస్

న్యూఢిల్లీ (జనంసాక్షి): ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలైన కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. యూఎస్‌లో ఓ దావాపై ఈ ఇరు సంస్థలు గత కొంతకాలంగా పోరాడుతున్నాయి. ఈనేపథ్యంలో ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ పెద్దఎత్తున ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. తమ హెల్త్ కేర్ సాఫ్ట్‌వేర్ ట్రైజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలని ఇన్ఫీ దొంగిలించిందని విమర్శించింది. ఈవిషయాన్ని ఉటంకిస్తూ ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. నాన్ డిస్‌క్లోజర్ అండ్ యాక్సెస్ అగ్రిమెంట్
ద్వారా ట్రైజెట్టో వాణిజ్య రహస్యాలను దుర్వినియోగం చేస్తూ ఇన్ఫోసిస్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిం దంటూ కాగ్నిజెంట్ ఆరోపించింది. అంతేకాదు ఈవిషయంపై ఆడిట్ చేసేందుకు ఆ కంపెనీ నిరాకరించిందని కాగ్నిజెంట్ తెలిపింది. హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ ట్రైజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలను ఇన్ఫోసిస్ దొంగిలించిందని ఆరోపించిన కాగ్నిజెంట్ 2024 ఆగస్టులో అమెరికా కోర్టులో దావా వేసింది. ఈ ఆరోపణల్ని ఇన్ఫోసిస్ తిరస్కరించింది. కాగ్నిజెంట్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ బహిరంగంగా ఉన్నాయని తెలిపింది. అంతేకాదు.. ప్రస్తుతం కాగ్నిజెంట్‌లో ఉన్న రవికుమార్.. తమవద్ద పనిచేసిన సమయంలో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ విడుదల చేయడాన్ని ఆలస్యం చేశారని ఇన్ఫోసిస్ ప్రత్యారోపణలు చేసింది. కాగ్నిజెంట్‌లో ఉద్యోగం కోసం ఆయన చర్చలు జరిపారని పేర్కొంది. ఇన్ఫోసిస్ అధ్యక్షుడిగా వ్యవహరించిన రవికుమార్ 2022 అక్టోబర్‌లో ఆ సంస్థను విడిచిపెట్టారు. ఆ మరుసటి ఏడాది జనవరిలోనే కాగ్నిజెంట్‌లో సీఈఓగా చేరారు. ఈ రెండు ఐటీ కంపెనీలు ఆరోగ్య సంరక్షణ సేవల రంగంలో పోటీపడుతున్నాయి. ఇన్ఫోసిస్ ఆదాయంలో దాదాపు 7.5 శాతం లైఫ్ సైన్సెస్ విభాగం నుంచి పొందుతోంది.



## కాగ్నిజెంట్ విమర్శలతో రచ్చకెక్కిన విభేదాలు




# స్కూళ్లలో పల్లీపట్టీల పంపిణీకి ప్రభుత్వం బ్రేక్

## అరటిపండు, గుడ్డు సరఫరాకు కర్ణాటక నిర్ణయం

బెంగళూరు(జనంసాక్షి): పల్లీపట్టీలతో పిల్లల ఆరోగ్యానికి చేటు అన్న ఆరోపణలు రావడంతో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఇకనుంచి పల్లీపట్టీల పంపిణీని నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి ంది. ఇటీవల జరిపిన పరీక్షల్లో వాటిలో అత్యధికంగా చక్కెర, హాని కలిగించే కొవ్వులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపే ప్రమాదం ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గడువు తీరిన, సరిగా నిల్వ చేయని పల్లీపట్టీలు కూడా ఉండటంతో పంపిణీని నిలిపివేస్తున్నామని ధార్వాడ్ డిప్యూటీ కమిషనర్ (పాఠశాల విద్య) పేర్కొన్నారు. మధ్యాహ్నభోజన పథకం కింద పాఠశాలల్లో పల్లీపట్టీలకు బదులుగా గుడ్డు లేదా అరటిపండు పంపిణీ చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. 2021 నుంచి మధ్యాహ్నభోజన సమయంలో గుడ్లు తినని పాఠశాల విద్యార్థుల కోసం కర్ణాటక ప్రభుత్వం అరటిపండ్లను లేదా వేరుశెనగ–బెల్లంతో చేసిన చిక్కీలను పంపిణీ చేస్తోంది. 2022 డిసెంబర్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కి పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ అందించిన డేటా ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2.27 లక్షల మంది పిల్లలు మాత్రమే వీటిని ఎంచుకోగా దాదాపు 80శాతం విద్యార్థులు గుడ్లును ఎంచుకుంటున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి భజన చేయకపోతే బండికి పూట గడవదు

**ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు బిజేపీ కి లేదు**

**సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :



కూట్లో రాయి తీయనోడు ఏట్లో రాయితీసినట్టుగా కేంద్రమంత్రి బండి సంజయ్ తీరు ఉందని, ఓటేసిన కరీంనగర్ ప్రజలకు ఏమి చేయని బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీని ఏమొహం పెట్టుకొని విమర్శిస్తాడని, నిత్యం వార్తల్లో నిలవడం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రతిరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని తిట్టడం, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం, మంత్రులపై ఆరోపణలు చేయడం, ఎమ్మెల్యేలను టార్గెట్ చేయకుంటే పూట గడవని పరిస్థితిగా మారిపోయిందని సుడా చైర్మన్ , నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. నగరంలోని సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో బండి సంజయ్ వందలాది మందిని బ్లాక్మెయిల్ చేసి ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని జబర్దస్తీ గా కొందరిని టార్గెట్ చేసి డబ్బులు దండుకోవడం వల్లనే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఊడిపోయిందని బిజెపి పార్టీలో జరిగిన ప్రచారం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నైతికతలేని వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఎమ్మెల్యేలను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సర్వే సంస్థలు స్పష్టంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవబోతున్నాడని చెబుతున్నాయని ఈ అంశాన్ని పసిగట్టిన బండి సంజయ్ తన తొండి ప్రయత్నాలతో కాంగ్రెస్ పార్టీపై ముస్లిం మైనార్టీలపై అనవసరమైన విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు. ఈ సమావేశం లో తాజుద్దీన్, శ్రవణ్ నాయక్, కుర్ర పోచయ్యా, జి డి రమేష్, దన్న సింగ్, అర్ష మల్లేశం, భూమా గౌడ్, గంట శ్రీనివాస్, దండి రవి, అస్తపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ను కోరిన మైనార్టీ నాయకులు**

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :



పవిత్ర మాసం రంజాన్ మార్చ్ 3 నుండి 30 రోజులు ఉపవాసం దీక్షలు ప్రారంభం సందర్భంగా మంగళవారం రోజు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు మాట్లాడుతూ...కరీంనగర్ పట్టణం, జిల్లాలోని 4 మున్సిపాల్టీలు, 15 మండలాలలో మస్జీద్ లకు నీరు, విద్యుత్, శానిటేషన్, పోలీస్ ల సౌకార్యం కల్పించాలని దుకాణాలు, హొటల్స్, చిన్న, చిన్న వ్యాపారం చేసుకునే వారికి రాత్రి 12 వరకు మినహింపు ఇవ్వాలని, 20 ఉపవాస దీక్షల తర్వాత చివరి 10 దీక్షల్లపుడు రాత్రి వెళ్లాలో ప్రత్యేక నమాజులు ఉంటాయని అప్పుడు పోలీస్ రక్షణ కల్పించాలని, కొన్ని దుష్ట శక్తులు మతాల మధ్య చిచ్చు పెట్టె అవకాశం ఉంటుందని, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ పక్షాన కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు లేయాఖ్ ఖాద్రి , ఎండీ కలిమోద్దీన్, ఎండీ చాంద్, ముస్తాక్, అహ్మద్ గౌస్ బాయ్, సిరాజ్ భాయ్, ఆరిఫ్ ఇమ్రాన్, కీర్తి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనం సాక్షి)



రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని 860 హాబిటేషన్స్ ఉండగా, 17 హాబిటేషన్సలో త్రాగునీటి సమస్య ఉందని, ఆయా గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలపై అధికారులు స్పందించి రేజాయిన్డర్ జారీ చేయాలని తెలిపారు. బోర్ వెల్స్ లను మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. రేషన్ కార్డుల వెరిఫికేషన్ కు సంబంధించి రోజువారీ రిపోర్టులు సమర్పించాలని తెలిపారు.

# డ్రైవింగ్ నైపుణ్యత చాలా ముఖ్యం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనం సాక్షి)



జిల్లా పోలీసు శాఖలోకి 189 మంది నూతన పోలీసు కానిస్టేబుల్స్ చేరారు ఇందులో సివిల్ కానిస్టేబుల్స్ -115, ఆర్మ్ డ్ కానిస్టేబుల్స్-74 మంది నూతనంగా పోలీసు శాఖలో చేరిన కానిస్టేబుల్స్ అందరికీ సబ్ డివిజన్ వారీగా మోటార్ వాహనాల డ్రైవింగ్ శిక్షణ తరగతుల ఏర్పాటు చేశారు. మహిళా కానిస్టేబుల్స్ తో ప్రత్యేకముగా క్విక్ రియాక్షన్ టీం ఏర్పాటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఐపిఎస్ వెల్లడించారు.జిల్లా పోలీస్ కార్యలయంలో జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆదేశానుసారం జిల్లాలోని కొత్తగా నియామకం అయిన అన్నీ పోలీస్టేషన్లలో సిబ్బంది, ఆర్మ్ రిజర్వు సిబ్బందికి అత్యవసర పరిస్థితులలో సిబ్బంది అందరికీ డ్రైవింగ్ రావాలని, ముఖ్య ఉద్దేశంతో ఆరు వారాల పాటు, మోటార్ వాహనాల డ్రైవింగ్ శిక్షణ తరగతులు వారి సబ్ డివిజన్లలో మరియు ఏ ఆర్ హెడ్ క్వార్టర్ నందు నిర్వహిచడం జరగుతుందని ఎస్పీ అన్నారు. డ్రైవింగ్ పై పూర్తి పట్టు వచ్చే విధంగా శిక్షణ అందిస్తామన్నారు.

# లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనం సాక్షి)




పాఠశాలలలో పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లాలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఫోక్సో చట్టం పైన ప్రైవేట్ స్కూల్స్ కి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి పి. నాగరానీ, కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ సెక్రెటరీ విచ్చేసి పొక్సో చట్టం మరియు పాఠశాలలో టీచర్ యొక్క బాధ్యతలను వివరిస్తూ, పాఠశాల లలో ఇటువంటి సంఘటనలు ఎదురైతే వెంటనే సంబంధితలకు రిపోర్ట్ చేయాలని బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కోర్టులలో ఫ్రెండ్లీ ప్రొసిజర్స్ ఫాలో అవడం జరుగుతుందని వివరించడం జరిగింది. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ కి బ్యాడ్జెస్ ప్రధానం చేశారు. మరియుజిల్లా అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్ మాట్లా డుతూ తెలంగాణలో మొదటిసారిగా ప్రొటెక్షన్ ఆఫీసర్లను మన కామారెడ్డి జిల్లాలోనే నియమించడం జరిగిందని వారు పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో . సోనీకుట్టి జార్జ్, చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్, యూనిసెఫ్ తెలంగాణ, ఎపి అండ్ కర్ణాటక ఎ. ప్రమీల జిల్లా సంక్షేమ అధికారి, డబ్లూ డి అండ్ సిడబ్ల్యూ డిపార్ట్మెంట్, కామారెడ్డి జిల్లా డాక్టర్ జె. స్రవంతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి, కామారెడ్డి డి.స్వర్ణలత, సభ్యురాలు, కామారెడ్డి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ
మరియు బాల్ రక్షాభవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వేసవిలో అండగా నిలవాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):



ఈ వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో తాగునీరు-స్వచ్ఛభారత్ మిషన్ ఉపాధి హామీ కూలీలు యాక్షన్ ప్లాన్ 2025 జల శక్తి అభియాన్ వనమహోత్సవ కార్యక్రమాలపై ఎంపీడీవో ఎంపీవో ఉపాధి హామీ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించి కూలీలకు వేసవిలో అండగా నిలవాలన్నారు. ఉపాధి హామీ పనుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాల న్నారు. జిల్లాలో లేబర్ మొబిలైజేషన్ ను ఇంప్రూవ్ చేయాలన్నారు. నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయా గ్రామాలలో నర్సరీల ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలన్నారు. 11 సంవత్సరాల పాటు నర్సరీల నిర్వహణ జరుగుతున్నా.చాలాచోట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా నేటి సరఫరా సక్రమంగా జరగాలని ప్రతి గ్రామంలో
క్లోరినేషన్ చేయాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలన్నారు .మోటార్లు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాల న్నారు .ప్రతి గ్రామంలో పర్యటించి నీటి సరఫరా లో ఆటంకం లేకుండా చూడాల న్నారు. ఎక్కడైనా లీకేజీలు ఉంటే మరమ్మ తులు చేయించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, మిషన్ భగీరథ ఈ ఈ వెంకట్ రెడ్డి, రంగారావు, హౌసింగ్ పీడీ తదితరులు ఉన్నారు.

# మాటలతో కాలయాపన..అభివృద్ధికి నిధులేవి?



పాపన్నపేట,ఫిబ్రవరి 18(జనంసాక్షి):

మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానం అభివృద్ధిలో ముందుకు వెళ్లడం లేదని బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ విమర్శించారు.మంగళవారం ఏడుపాయలలో బీజేవైఎం నాయకులతో కలిసి మాట్లాడారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయలకు రావడం విశేషం కానీ నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.గతంలో కేసీఆర్ సర్కార్ రూ.100 కోట్లని మాటలకే పరిమితం కాగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మాటలతో కాలయాపన చేస్తుందన్నారు.మహాశివరాత్రి జాతరకు అమ్మవారికి నగలు అలంకరించాలని,ఇక్కడికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో దేవస్థాన బంగారం ఇంటికి తీసుకువెళ్లిన ఈవోపై దర్యాప్తు ఎంత వరకు వచ్చిందన్నారు.ఈ ఏడాది నూతన పాలకమండలిని కూడా ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు.ఈసందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే,రాష్ట్ర నాయకులు వాల్దాస్ అరవింద్,జిల్లా లీగల్ సెల్ కో కన్వీనర్ సుంకరి సతీష్,బీజేవైఎం నాయకులు జగదీష్,అనిల్,శ్యామ్ తదితరులు ఉన్నారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణానికి రక్షణ

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18( జనం సాక్షి):



రోడ్డు భద్రతా నియమాలు పాటించండి, హెల్మెట్ ధరించండి...ఇది మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు కలెక్టరేట్ కార్యాలయ వివిధ శాఖల ఉద్యోగులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రధాన గేట్ వద్ద కార్యాలయంలో వివిధ శాఖల్లో పని చేయుచు బైక్ కలిగిన ఉద్యోగులను హెల్మెట్ ధరించకుండా వచ్చిన వారిని హెల్మెట్ యొక్క ఉపయోగం ట్రాఫిక్ నిబంధనలపై వారికి డిఆర్ఓ భుజంగరావు ఆధ్వర్యంలో సంబంధిత సిబ్బందితో కలిసి అవగాహన
కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు, కలెక్టరేట్ ఉద్యోగులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పలు సూచన చేశారు ప్రయాణం ఎంత ముఖ్యమో గమ్యస్థానం చేరడం కూడా అంతే ముఖ్యమని బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణించవద్దని మనకోసం మన కుటుంబం ఆధారపడి ఉందని మన ప్రాణానికి నష్టం జరిగితే కుటుంబం పెద్దదిక్కుని కోల్పోతుందని గుర్తుంచుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ బైక్ కు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను ప్రజలలో చైతన్యం కలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు .



# కోటి 70 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**

రాయికోడు, ఫిబ్రవరి 18, (జనం సాక్షి)

మండల పరిధిలోని రాయికోడు చౌరస్తాలో 500 మీటర్ల పరిధిలో కోటి 70 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, పలువురు ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కొలతలు చేపట్టారు. అనంతరం అంజయ్య మాట్లాడుతూ రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో ఈ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. మద్దెల డివైడర్ తో పాటు హైమస్ట్ లైట్స్, 500 మీటర్ల నాలుగు లైన్ల సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే రాయికోడ్ చౌరస్తా, చిమ్మాపూర్ రూపురేఖలే మారిపోతా యన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి విట్టల్, హనుమాన్ గౌడ్, కాజాపటేల్, కాశీనాథ్ రావు,పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ బాధితులకు రిఫండ్



గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)

సైబర్ క్రైమ్ కు గురై 33,130 రూపాయల డబ్బులు పోగొట్టుకున్న గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో - 1, గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో - 5 గురు బాధితులకు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గద్వాల టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్ రిఫండ్ ఆర్డర్ కాపీలను అందజేసారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 కు లేదా సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యడం ద్వారా ఆయా పోలీస్ స్టేషన్ లలో ఉన్నా సైబర్ వారియర్స్, జిల్లా సైబర్ క్రైమ్ బ్యూరో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధితుల డబ్బును సంబంధిత బ్యాంక్ అకౌంట్ లలో అమౌంట్ ను ఫ్రీజ్ చేసి మంగళవారము గద్వాల జిల్లా డి ఎల్ ఏస్ ఎ కోర్టు జడ్జి గంట కవిత ద్వారా రూ.30,130లకు సంబంధించిన రిఫండ్ ఆర్డర్స్ తీసుకోవడం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరాల గురైతే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో 24 గంటల లోపు పిర్యాదు చేస్తే పోగొట్టుకున్న అమౌంట్ తిరిగి పొందేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

# తెలంగాణ కాలనీవాసుల కళ్ళల్లో ఆనందం



**డ్రైనేజీ వ్యవస్థకు లైన్ క్లియర్**

**మంత్రి కొండా సురేఖ చొరవతో సమస్య పరిష్కారం**

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి)**

పది సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య తీరింది ఆ కాలనీవాసుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసింది. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42 వ డివిజన్ తెలంగాణ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థకు మంగళవారం పరిష్కారం ఏర్పడింది. ఈ మేరకు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చొరవ తీసుకోవడంతో కాలనీలో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి అందరూ సహకరించడంతో సమస్య పరిష్కారం అయింది. గత పది సంవత్సరాలుగా కాలనీలో కోట్ల రూపాయలు వెచ్చించి భవనాలను నిర్మించుకున్న గృహవాసులు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలోనే కాకుండా సాధారణ కాలాల్లో కూడా మురికి నీరు ఇండ్ల మధ్య చేరి దుర్వాసన దోమలతో స్థానిక గృహవాసులు రోగాల బారిన పడ్డారు. అయితే తమ సమస్య పరిష్కరించాలని దశలవారీగా మున్సిపల్ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా పరిష్కారం కాలేదు. ఈ సమస్య రోజురోజు తీవ్రమవుతుండడంతో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని సంబంధిత అధికారులను పురమాయించి సమస్య పరిష్కరించాలని చెప్పడంతో మంగళవారం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాక్కడే తోపాటు సంబంధిత సిబ్బంది రావడం జరిగింది. అలాగే కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ తో పాటు మరికొందరు నాయకులు ఈ సమస్య పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. తెలంగాణ కాలనీ నుండి మురికి నీరు నేరుగా బైపాస్ రోడ్డుకు వెళ్లేలా అపార్ట్మెంట్ వారి సహకారంతో అలాగే కాంగ్రెస్ నాయకులు కెడల జనార్ధన్ తోపాటు పుప్పాల రవీందర్

మరికొందరి సహకారం ఈ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి ఎంతగానో తోడ్పడింది. ఎట్టకేలకు తమ సమస్య తీరడంతో కాలనీవాసులు గోపాల

నవీన్ రాజ్, కేడల జనార్ధన్, పుప్పాల కైలాసం తోపాటు పుప్పాల రవీందర్ తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ముజమిల్, గుండు పూర్ణచందర్, ముష్కమల్ల సుధాకర్, గడ్డం యుగంధర్, కత్తెరశాల వేణుగోపాల్, వేణు తోపాటు కాలనీవాసులు ఎల్లయ్య, శ్రీనాథ్ అలాగే కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ఆవడం ఏరియాకి చేరుకున్న పెద్దపులి





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18, (జనంసాక్షి)**

బెల్లంపల్లి నియోజకవర్గంలో గత పదిహేను రోజులుగా హల్చల్ చేస్తున్న పెద్దపులి తాజాగా మంగళవారం కుశ్నపల్లి అటవీ రేంజ్ పరిధి నుంచి నీల్వాయి అటవీ రేంజ్ పరిధిలోకి వెళ్ళింది. గత పదిహేను రోజులుగా బెల్లంపల్లి, కాసిపేట, తాండూర్ అటవీ ప్రాంతంలో సంచరించిన పెద్దపులి తాజాగా కన్నెపల్లి మండలం ఎల్లారంలో, మంగళవారం నెన్నెల మండలం ఆవడం ప్రాంతంలో ప్రత్యక్షమైంది. ఈ మేరకు పెద్దపులి కదలికలను ఫారెస్ట్ అధికారులు ధ్రువీ కరించారు. ఇటీవల పక్షం రోజులుగా బెల్లంపల్లి కన్నాల అటవీ ప్రాంతంలో తిష్ట వేసి ప్రజలను ఫారెస్ట్ అధికారులను కంటిమీద కునుకు లేకుండా చేసింది. కాగా కన్నాల పెద్దగూడెం అటవీ ప్రాంతం నుంచి తాండూరు శివారు అటవీ ప్రాంతంలోకి పెద్దపులి తన మకాం మార్చింది. తాండూర్ మండలం పులికుంట, రెబ్బెన మండలం తాళ్లపల్లి లో కనిపించింది. మూడు రోజులుగా అక్కడే సంచరించిన పెద్దపులి అచ్చులాపూర్ శివారు అటవీ ప్రాంతంలోకి ప్రవేశించింది. ఎక్కడా స్థిరంగా ఉండకుండా ఎప్పటికప్పుడు పెద్దపులి తిరుగుతూనే ఉంటుంది. సోమవారం నెన్నెల మండలం కుశ్నపల్లి రేంజ్ పరిధిలోని ఎల్లారం అడవిలోకి ప్రవేశించింది. చర్లపల్లి, ఎల్లారం, దుగ్నేపల్లి, మాల గురిజాల, బొప్పారం, నెన్నల, జోగాపూర్ ప్రాంతాల ప్రజలను పులి సంచారం భయపెట్టింది. మంగళవారం జోగాపూర్ నుంచి వేమనపల్లి మండలం నీల్వాయి అటవీ రేంజ్ పరిధిలోని ఆవడం, పొట్యాల శివారు ప్రాంతంలోనే పెద్దపులి సంచారం ప్రజల్లో గుబులు రేపుతుంది. పెద్దపులి ఆవడం, ప్రాంతంలో మాటుగాసి ఉండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# మహిళలకు వ్యక్తిగత రుణాలు అందిస్తాం

**ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం**

**శాయంపేట , ఫిబ్రవరి 18 (జనం సాక్షి):**



మహిళలు పరిశ్రమలు వ్యాపార రంగాలలో ఉన్న వారికి ఎస్బిఐ బ్యాంకు ద్వారా రుణాలు అందిస్తామని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయం సమావేశం మందిరంలో పరకాల, శాయంపేట, నడి కూడ, మండలాల ఏపిఎంలకు సీసీలకు వివోఏలకు ఆర్థిక అక్షరాస్యతపై బ్యాంకు లింకేజ్ డిపిఎం దాస్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మా యొక్క ఎస్బిఐ బ్యాంక్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంక్ లింకేజీ రుణాలు తీసుకొని ఎలాంటి బకాయి లేకుండా చెల్లించి మరల రుణం పొందగలరని తెలిపారు. ప్రతి ఒక్కరు ఎస్బిఐ బ్యాంక్ లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా ప్రీమియం చెల్లించి పది లక్షల నుంచి 40 లక్షల వరకు లబ్ధి పొందవచ్చు అని అన్నారు. మహిళా సంఘాలలో ఉన్న మహిళలకు తమ వ్యాపారాల అభివృద్ధి కోసం వ్యక్తిగత రుణాలు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు లింకేజ్ లక్ష్యాలలో 100% టార్గెట్ చేసిన ఉత్తమ ఏపీఎంలకు, సీసీలను, వివో ఏ లను అభినందించి బహుమతులు అందజేశారు. అనంతరం శాయంపేట నుండి మహిళా సంఘాల రుణాలతో ప్రము ఖ వ్యాపార వేత్తగా ఎదిగి ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న శాయంపేట మండల కేంద్రానికి చెందిన దాసరి కల్పనను ఆర్ఎం అబ్దుల్ రహీం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్లు రాజేష్, శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ అనంత రమణాచారి బ్యాంక్ లింకేజ్ ఏపీఎం రాజు శాయంపేట ఏపీఎం శ్రీధర్ రెడ్డి, పరకాల ఏపిఎం క్రాంతి ,నడికూడ ఏపిఎం రమాదేవి, సీసీలు కేదారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకోవాలి..



**కౌన్సిల్స్ అక్షయ, ప్రియాంక**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**

కోర్టు ప్రాంగణాల్లో మార్చి 8న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం చేసుకోవాలని డిప్యూటీ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ, జి. ప్రియాంకలు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ చౌరస్తాలో ప్రజలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ వ్యాన్లో చౌరస్తాకు చేరుకున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బృందం చిరు వ్యాపారులకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా వెనకబడిన, నిమ్న కులాల వారికీ, మహిళలకు, వయోవృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

**ఇసుక అక్రమ రవాణాను**

**అరికట్టాలి : జిల్లా ఎస్పి కిరణ్ ఖరే..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో క్రైం మీటింగ్ నిర్వహించి, పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ, స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై ఎస్పి సమీక్ష జరిపి, కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేర స్థల పరిశీలన, సాక్ష్యాధారాల సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు సంబంధించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన, కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అధికారులంతా విజిబుల్ పోలీసింగ్ కి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ సందర్శనలు, పట్టణంలో వార్డుల సందర్శ నలు పెంచాలన్నారు. స్థానికంగా వుండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని, మహిళల పట్ల జరిగే నేరాలపై త్వరితగతిన స్పందించి, న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా వివిధ దొంగతనాల కేసుల్లో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలపై సమీక్ష చేసిన ఎస్పి, పలు ప్రమాదాలు జరిగిన చోటును హాట్ స్పాట్ గా గుర్తించి,

వాటికీ గల కారణాలను తెలుసుకుని, అవసరమైతే ఇతర శాఖల సమన్వయంతో సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ ద్వారా మహిళలకు రక్షణ

**జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



జిల్లా కేంద్రంలోని గాయత్రి కాలనిలో జిల్లాలోని బాధిత మహిళలు, బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా, మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ను ప్రారంభించి సంవత్సరా కాలం పూర్తి అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ,ఎస్పి యోగేష్ గౌతమ్ తో కలిసి హాజరైయ్యారు. వారికి భరోసా సెంటర్ పనితీరు గురించి వివరించి సంవత్సర కాలంలో భరోసా సెంటర్లో మొత్తం 71 కేసులు నమోదు కాగా ఫోక్సో -51, నాన్ గ్రేవ్-09, రేప్ కేసులు-11 నమోదు చేసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ, కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కోసి భరోసా సెంటర్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి కేకును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లాలోని బాధిత మహిళ లకు, అమ్మాయిలకు అండగా ఉంటూ వారికి నిరంతరం రక్షణ కల్పించాలని, బాధితులకు న్యాయపరమైన సూచనలు, కౌన్సిలింగ్ అందించి వీటితోపాటు భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి వారికి సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడేలా చూడాలని భరోసా సెంటర్ టీం సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు న్యాయం జరిగేలా చూడటం జరుగుతుంది అని భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు, బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ సెంటర్ల గురించి అవగాహన కల్పిస్తున్న ఉండాలని భరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో భరోసా డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, డి పి ఆర్ ఓ రషీద్, భరోసా సెంటర్ ఇంచార్జ్ ఎస్ఐ సునీత, కోఆర్డినేటర్ ప్రమీల, దేవి, డిసిపిఓ తిరుపతయ్య, చైల్డ్ లైన్ నరసింహులు, సఖి సెంటర్ నుండి రమాదేవి, కవిత సిడబ్ల్యూసి నుండి కమల నరేష్ పాల్గొన్నారు



# వెంకటాపురం సిహెచ్ సిలో 100 పడకల సౌకర్యం కల్పించాలి

**నూగూర్ వెంకటాపురం, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**

వెంకటాపురం మండలంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ యందు నిభద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ తడికల శివకుమార్ బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఆసుపత్రి సందర్శించారు. ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జి తడికల శివకుమార్ మాట్లాడుతూ..వెంకటాపురం మండలంలోని సిహెచ్ సి సెంటర్ లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే వాటిని పరిష్కారం చేయాలని అన్నారు. ఆసుపత్రిలో పిల్లల డాక్టర్ లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ సెంటర్, గైనకాలజిస్ట్ డాక్టర్, అనస్థీషియా వైద్యులు లేరని తెలిపారు. హాస్పిటల్ లో ఉన్న బెడ్లని రిపేర్ చేయాలని బెడ్ షీట్లు పిల్లోలు కొత్తవి ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు స్వీపర్స్, ఎంఎన్ఓ, సెక్యూరిటీ గార్డు అదనపు ల్యాబ్ టెక్నీషియన్స్ కూడా ఇక్కడ అవసరం ఉందని పేర్కొన్నారు. తక్షణమే సీహెచ్ సి ఆసుపత్రికి కావలసిన టువంటి సిబ్బందిని పరికరాలని ప్రభుత్వం నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా ప్రజలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి, వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్, పార్టీ సీనియర్ నాయకులు సువ్వ వెంకటేష్, ఎన్నమల్ల నారాయణ మూర్తి, తాటి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**లక్షెట్టిపేట ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**



మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజల కొరకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిని 100 పకడల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి అనేక రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచడం, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, పాఠశాల పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించి ఉపాధ్యాయులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నూతన మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల ఎం.ఎల్.సి. పోలింగ్ కేంద్రం నం.32ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. వివిధ రకాల ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి మున్సిపల్ పరిధిలోని వార్డులలో ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, ఇందులో ఉ పయోగకరమైన చెత్తను వేరుచేసి కంపోస్ట్ షెడ్కు తరలించే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, పాఠశాలల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీని కలిసిన మార్క అభినయ్ గౌడ్

**ఢిల్లీ (జనంసాక్షి)**



పరకాల పురపాలక సంఘం 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ దంపతుల తనయుడు ఎన్ఎస్‌యూఐ జాతీయ నాయకుడు మార్క అభినయ్ గౌడ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. మార్చి 2న తన వివాహానికి హాజరు కావాలని ఢిల్లీలోని రాహుల్ గాంధీ 10 జనపథ్ నివాసానికి వెళ్లి రాహుల్‌కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అభినయ్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి తన వివాహానికి ఆహ్వానించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తను ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించే క్రమంలో రాహుల్ గాంధీ ఆప్యాయత, ఆశీర్వాదం తనకు చాలా ముఖ్యమైనవని తెలిపారు.



# ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయండి

## 14 గ్రామాల ప్రజల్లో ఉత్కంఠ

- సంపత్‌కుమార్ నేతృత్వంలో మంత్రి శ్రీధర్‌బాబును కలవనున్న రైతు ప్రతినిధి బృందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**
జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని 14 గ్రామాల ప్రజలు 20 రోజుల రిలే దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవలే అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ స్పష్టమైన హామీ మేరకు దీక్షలను విరమించిన ప్రజలు మంగళవారం రోజున ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కంపెనీని రద్దు చేయించాలని కోరారు. ప్రభుత్వంతో మాట్లాడాలని కోరగా.. ఆయన వెంటనే స్పందించి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ మేరకు సంపత్ కుమార్ నేతృత్వంలో నేడు సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును రైతు ప్రతినిధుల బృందం కలవనుంది. దీంతో 14 గ్రామాల ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే కాలుష్య భూతాన్ని తమ గ్రామాల్లోకి రానివ్వొద్దని వివిధ రూపాల్లో ఆందోళన చేసిన స్థానికులు సర్కారు సానుకూల స్పందన కోసం ఎదురుచూస్తున్నారు. సంపత్‌కుమార్‌ను కలిసిన వారిలో పెద్ద ధన్వాడ ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు చిన్న ధన్వాడ నారాయణ, మాన్ దొడ్డి బాబురావు, రఘువర్ధన్ రెడ్డి, మాణిక్యారెడ్డి, మధు రెడ్డి, మన్సుర్, జామిస్, దేవన్న, ఖలీల్ తదితరులు ఉన్నారు.

# స్కూళ్లలో పల్లీపట్టీల పంపిణీకి ప్రభుత్వం బ్రేక్

## అరటిపండు, గుడ్డు సరఫరాకు కర్ణాటక నిర్ణయం

**బెంగళూరు:** పల్లీపట్టీలతో పిల్లల ఆరోగ్యానికి చేటు అన్న ఆరోపణలు రావడంతో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఇకనుంచి పల్లీపట్టీల పంపిణీని నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల జరిపిన పరీక్షల్లో వాటిలో అత్యధికంగా చక్కెర, హాని కలిగించే కొవ్వులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపే ప్రమాదం ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గడువు తీరిన, సరిగా నిల్వ చేయని పల్లీపట్టీలు కూడా ఉండటంతో పంపిణీని నిలిపివేస్తున్నామని ధార్వాడ్ డిప్యూటీ కమిషనర్ (పాఠశాల విద్య) పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద పాఠశాలల్లో పల్లీ పట్టీలకు బదులుగా గుడ్డు లేదా అరటిపండు పంపిణీ చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. 2021 నుంచి మధ్యాహ్నభోజన సమయంలో గుడ్లు తినని పాఠశాల విద్యార్థుల కోసం కర్ణాటక ప్రభుత్వం అరటిపండ్లను లేదా వేరుశెనగ-బెల్లంతో చేసిన చిక్కీలను పంపిణీ చేస్తోంది. 2022 డిసెంబర్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కి పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ అందించిన డేటా ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2.27 లక్షల మంది పిల్లలు మాత్రమే వీటిని ఎంచుకోగా దాదాపు 80శాతం విద్యార్థులు గుడ్లను ఎంచుకుంటున్నారు.



# వైద్య, ఆరోగ్య శాఖకు అత్యంత ప్రాధాన్యత

- రాజీవ్ ఆరోగ్యశ్రీకి సమృద్ధిగా నిధులు కేటాయిస్తాం
- వైద్య, ఆరోగ్య శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :**
పేద, మధ్యతరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడే వైద్య, ఆరోగ్య శాఖకు నిధుల కేటాయింపులో అత్యంత ప్రాధాన్యత ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన వైద్య, ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రీ బడ్జెట్ సమావేశంలో సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు పలు సూచనలు చేశారు. గత దశాబ్ద కాలంగా డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం లో ఈ మూడు విభాగాలకు ప్రాధాన్యత ఇచ్చి రాబోయే రోజుల్లో బలోపేతం చేస్తామని తెలిపారు. డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ విభాగాలను ఆధునికీకరణ చేస్తాం అన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీకి రానున్న బడ్జెట్లో సమృద్ధిగా నిధులు కేటాయించి, పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం అన్నారు. రానున్న ఏడాది కాలంలో రాష్ట్రంలో వైద్య కళాశాల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణం పనులు పూర్తవుతాయని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పెద్ద సంఖ్యలో వినియోగించుకునేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రులు ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లానిటోరియంలు నిర్మించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియాన చొంగతా, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

# లాభాపేక్ష లేని పెట్రోల్ బంకులు నిర్వహించడం మా ఉద్దేశం

- ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకొచ్చి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిస్తున్నాం
- జైల్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా
- మామునూరు వద్ద బీపీసీఎల్ పెట్రోల్ బంక్ ప్రారంభం
- హాజరైన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :**
కేంద్రకారాగారము వరంగల్, మామునూరు ఆవరణంలో జైల శాఖ ఆధ్వర్యంలో స్థాపించబడిన నూతన పెట్రోల్ బంక్ ముఖ్యఅతిథి డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ జైలు శాఖ డైరెక్టర్ జనరల్‌చే ప్రారంబించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెట్రోల్ బంకులు నాణ్యమైన పెట్రోల్ మరియు డీజిల్ ప్రజలకు అందజేస్తుందని మరియు అట్టి బంకులలో విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకొని వస్తూ వారికి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఈ యొక్క జైల శాఖ ఆసరాగా నిలుస్తుంద ని, లాభాపేక్ష లేకుండా పెట్రోల్ బంకులను నిర్వహించడం మా శాఖ యొక్క ముఖ్య ఉద్దేశం అని డీజీ పేర్కొన్నారు. టి కళాసాగర్ పర్యవేక్షణ అధికారి కేంద్రకారాగారము వరంగల్, మామునూరు జైలు నందు ఎన్నో రకముల స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమములు చేపడుతున్నామని, ఖైదీల యొక్క ఆర్థిక అవసరముల కోసం రుణములు మంజూరు చేస్తున్నామని, ఖైదీల పిల్లల కోసం స్కాలర్షిప్లు అందజేస్తున్నామని తెలియజేస్తూ, నూతనంగా ప్రారంభించబడుతున్న ఈ పెట్రోల్ బంక్ నందు 8 మంది విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పించామని తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమానికి అతిథులుగా వరంగల్ రేంజ్ డిఐజి ఎం సంపత్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ మరియు నితిన్ సేల్కర్, భారత్ పెట్రోలియం స్టేట్ హెడ్ (రిటైల్) తెలంగాణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట వేద పండితులు ముఖ్య అతిథులకు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు తదుపరి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పెట్రోల్ బంక్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పెట్రోల్ బంక్ యొక్క డిస్పెన్సరీ యూనిట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ మాట్లాడుతూ కస్టమర్లకు ఎలాంటి కల్తీ లేని నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్న జైల శాఖ యొక్క పనితీరును ప్రశంసనీయమని కొనియాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో కేంద్రకారాగారము వరంగల్ పర్యవేక్షణ అధికారి టి కళాసాగర్ ఉపపర్యవేక్షణ అధికారులు వెంకటేశ్వర స్వామి, ఎం జ్యోతి జైలర్ ,కే పూర్ణచందర్ డిప్యూటీ జైలర్లు, కారాగార సిబ్బంది ఎం రమేష్, అడిషనల్ కమాండెంట్ ఫోర్త్ బెటాలియన్ బిశ్వరూప్ రాయ్, టెరిటరీ మేనేజర్ బిపిసిఎల్ వరంగల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మూసీపై 17 బ్రిడ్జిలను సర్వే...

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** మూసీ ప్రక్షాళనకు సంబంధించి తెలంగాణ సర్కాం మరో ముందడుగు వేసింది. మూసీ బ్రిడ్జిల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారించింది. మూసీపై ఉన్న 17 బ్రిడ్జిలను మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సర్వే చేయిస్తోంది. నిజాం కాలంలో కట్టిన బ్రిడ్జిల పటిష్టతను ఇంజనీరింగ్ నిపుణులు పరిశీలిస్తున్నారు. రీబౌండ్ హ్యామర్ టెస్ట్, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్, డైనమిక్ లోడ్ టెస్టింగ్‌ను సంస్థ నిర్వహిస్తోంది. నాగోల్, ఇమ్లి బండ్, ముస్లింజంగ్, నయాపూల్, పురాణాపూల్, టిప్పు ఖాన్, బాపూఘాట్, అత్తాపూర్, చాదర్ఘాట్, గోల్నాక, సాలార్జంగ్ ప్రాంతాల్లో నిర్మించిన బ్రిడ్జిలను సంస్థ ప్రతినిధులు పరిశీస్తున్నారు. బ్రిడ్జిల పటిష్టతపై మరో నెలలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనున్నారు. చాదర్ ఘాట్ బ్రిడ్జి హైట్ పెంచాలని నివేదికను సిద్ధం చేసింది సంస్థ. మూసీ పైనున్న బ్రిడ్జిలను వారసత్వ కట్టడాలుగా ప్రభుత్వం గుర్తించింది. అవసరం అయితేనే పూర్తిగా కూల్చి... వాటి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. మూసారాంబాగ్ హై లెవెల్ బ్రిడ్జి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మరో మూడు నెలల్లో మూసరాం బాగ్ హై లెవెల్ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. దీన్ని 29.5 మీటర్ల పొడవు, 6 లేన్లతో 20 మీటర్ల క్యారేజ్ వే, 3.5 మీటర్ల ఫుట్ పాత్‌తో నిర్మాణం జరుగుతోంది. దాదాపు రూ.65 కోట్లతో ముసారంబాగ్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది.

# మహా కుంభమేళాలో 55కోట్ల మంది పుణ్యస్నానాలు

- యూపీ సర్కార్ ప్రకటన

**మహాకుంభ్‌నగర్:** ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతోన్న కుంభమేళాకు ఊహించని రీతిలో భక్తులు తరలివెళ్తున్నారు. మంగళవారం సాయంత్రానికి 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడిరచింది.మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం పాల్గొనలేదని పేర్కొంది. దేశ విదేశాల నుంచి భారీగా సామాన్యులు, ప్రముఖులు తరలి వచ్చి త్రివేణీ సంగమం లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు.జనవరి 13న మొదల్కెన ఈ ఆధ్యాత్మిక సంబరం ఫిబ్రవరి 26వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. భారత్‌లోని 110 కోట్ల మంది సనాతనుల్లో దాదాపు సగం మంది పవిత్ర గంగానదిలో స్నానం ఆచరించారని తెలిపింది. ఫిబ్రవరి 26నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తొలుత కుంభమేళాకు 45 కోట్ల మంది మాత్రమే వస్తారని అంచనా వేయగా.. ఊహించని రీతిలో భక్తులు పోటెత్తుతుండటం గమనార్హం. ఫిబ్రవరి 14 నాటికే 50 కోట్ల మార్కును అధిగమించి.. తాజాగా 55 కోట్ల మార్కును చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు రాగా.. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30న రెండు కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ప్రభుత్వం పేర్కొంది.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుంభమేళాలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. సంబంధిత ఫొటోను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. మహా కుంభమేళా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మత, ఆధ్యాత్మిక వేడుక అన్నారు. సనాతన సంప్రదాయం, వారసత్వానికి ఇదో గొప్ప ప్రతీకగా పేర్కొన్నారు. దేశం ఆరోగ్యంగా, సౌభాగ్యంగా ఉండాలని గంగామాతను ప్రార్థించినట్లు తెలిపారు.

# మహాయుతి కూటమిలో పెరుగుతున్న అగాధం

## షిండే వర్గ ఎమ్మెల్యే భద్రత కుదించిన సిఎం

**ముంబై:** మహారాష్ట్రలోని అధికార మహాయుతి కూటమిలో చీలికలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హోంశాఖ మంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన 20 మంది ఎమ్మెల్యేలకు ఉన్న వై కేటగిరి సెక్యూరిటీని ఉపసంహరించుకున్నట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. బీజేపీ, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలకు భద్రతాను కూడా తగ్గించబడినప్పటికీ, శివసేన నుంచి వచ్చిన వారి కంటే ఈ సంఖ్య చాలా తక్కువ ఉంది. అయితే, రాష్ట్ర వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి సీఎం ఫడ్నవీస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. మంత్రులు కాకపోయినా, ఈ ఎమ్మెల్యేలకు అదనపు ప్రయోజనంగా వై-భద్రతా మంజూరు చేయబడంతోనే ఈ తొలగింపులు జరిపినట్లు సమచారాం. 2022లో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన నుంచి విడిపోవడంతో మహా వికాస్ అఘాడి ప్రభుత్వం పతనానికి దారితీసింది. దీంతో పార్టీ మారిన ఈ ఎమ్మెల్యేలకు పటిష్ట భద్రతను మహారాష్ట్ర సర్కార్ కేటాయించింది. ఇక, ఈ నిర్ణయంతో ఏక్‌నాథ్ షిండే, బీజేపీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. తాజా చర్యతో సీఎం ఫడ్నవీస్ తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి చేసిన వ్యూహాత్మక ఎత్తుగడగా కమలం పార్టీ నేతలు భావిస్తున్నారు. అయితే, దావోస్ పర్యటనకు ముందు ముఖ్యమంత్రి ఎన్‌సీపీకి చెందిన తత్కరే (శ్రీవర్ధన్)ను రాయ్‌గఢ్ సంరక్షక మంత్రిగా నియమించారు. సీఎం పదవి రాకపోవడంతో షిండే అసంతృప్తిగా ఉన్నారని చెప్పుకొచ్చింది. దీంతో పాటు ఫడ్నవీస్‌తో వేదిక పంచుకోవడానికి ఏక్‌నాథ్ షిండే దూరంగా ఉంటున్నట్లు ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# రన్‌వేపై విమానం బోల్తా.. 18 మందికి గాయాలు

**టొరంటో:** కెనడాలోని టొరంటో పియర్‌సన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రమాదం చోటు చేసుకుంది. విమానం ల్యాండ్ అవుతుం డగా అదుపుతప్పి తలకిందులుగా బోల్తాపడిరది ఈ ఘటనలో 18 మంది గాయపడ్డారు. వీరిలో ఓ చిన్నారి సహా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడిరచారు. 76 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బందితో మిన్నెపొలిస్ నుంచి బయల్దేరిన డెల్టా ఎయిర్‌లైన్స్ విమానం పియర్‌సన్ విమానాశ్రయ రన్‌వేపై ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.



దట్టంగా మంచు పేరుకుపోయిన రన్‌వేపై విమానం జారుతూ బోల్తాపడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ప్రమాదం కారణంగా విమానంలో మంటలు చెలరేగాయి. ఎమర్జెన్సీ సిబ్బంది అప్రమత్తమై వాటిని అదుపుచేశారు. అందులో చిక్కుకుపోయిన ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటనకు గల కారణాలను ఇప్పుడే చెప్పలేమని అధికారులు పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ఘటన చోటుచేసుకున్న సమయంలో టొరంటో విమానాశ్రయం వద్ద ఉష్ణోగ్రత మైనస్ 8.6 డిగ్రీలుగా ఉంది. గంటకు 51కిలోమీటర్ల వేగంతో శీతల గాలులు వీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో రన్‌వేపై దట్టంగా మంచు పేరుకుపోయింది. ఇవన్నీ ల్యాండిరగ్‌కు ఇబ్బందికరంగా మారి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోంది.

# రైతుల పేరుతో కేటీఆర్ దొంగ దీక్షలు

- అధికారం కోల్పోవడంతో జీర్ణించుకోలేక విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్న కేటీఆర్
- ఫామ్ హౌజ్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్
- ప్రగతిని జీర్ణించుకోలేక విషం కక్కుతున్న కేటీఆర్
- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**కడ్తాల్ ఆమనగల్ ఫిబ్రవరి 18(జనంసాక్షి):**
బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజాధనాన్ని దోచుకు తిన్నారని, అందుకే గత ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు చీకొట్టిన కేటీఆర్ కు బుద్ధి రాలేదని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.కల్వకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకే ధర్నాలు,దీక్షలు చేస్తూ ముఖ్యమంత్రి,ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.మంగళవారం ఆమనగల్,లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసుకుంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.గత ప్రభుత్వం చేసిన రుణ మాఫీ మిత్తేలకే సరిపోయాయి అన్నారు .కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ల సహకారంతో రూ.47 కోట్లు రైతుల నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల(బీసీ) గణన, ఎస్సీ వర్గీకరణతో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదల అభివృద్ధి,సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఎన్నికల సమ యంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.రైతుల సంక్షేమానికి ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రిదేనని అన్నారు. ఇప్పటికే కల్వకుర్తికి ముఖ్యమంత్రి సహకారం తో కసిరెడ్డి నారాయణ రెడ్డి వందల కోట్ల అభివృద్ధి నిధులు తెచ్చారాన్నారు.ముఖ్యమంత్రి మాడ్గులలో వందల ఎకరాలు కొనుగోలు చేసినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు.మా ప్రాంతంలో రోడ్లు అభివృద్ధి కావొద్దా అని ప్రశ్నించారు.నాడు కెసిఆర్ హామీలు ఇచ్చినా స్థలం నుంచే మాట్లాడారు కదా కెసిఆర్ హామీలు ఏమయ్యాయి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు యట నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్,బిచ్య నాయక్, పట్టణ అధ్యక్షులు పసుపుల మానయ్య,డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు చేగూరు వెంకటేష్, ధనంజయ, ఖలీల్, అప్పం శ్రీను, శివలింగం, హలీం, ఖాదర్, కరీం, ప్రసాద్, ఖాదర్ ఖాద్రి, మాజీ ఎంపీపీ అనిత విజయ్, కాలే మల్లయ్య, డైరెక్టర్ పాండురంగయ్య, శ్రీశైలం,గాజుల శీను,అంజద్ ఖాన్, రహీం, ఎన్ఎస్‌యుఐ కార్యదర్శి ఫరీద్, సురేష్ నాయక్, మీడియా కన్వీనర్ నాజర్, శీను, విజయ్ రాథోడ్, మెకానిక్ బాబా,శేఖర్ గౌడ్, గాజుల శీను, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గద్దె దించడంలో

# యూత్ కాంగ్రెస్ పోరాటం మరువలేనిది

- అనేక లాఠీ దెబ్బలు తిని, జైలుకు వెళ్ళారు
- యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రభుత్వంలో భాగస్వామ్యం పెంచేందుకు కృషి
- ప్రభుత్వ పథకాలు కార్యకర్తలకు దక్కేలా చూస్తాం
- యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత కోసం సీఎం, పీసీసీ అధ్యక్షుడికి వివరిస్తా : మధుయాష్కీ గౌడ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :**
పదేళ్ల బీఆర్ఎస్ పాలనను గద్దె దించడంలో యూత్ కాంగ్రెస్ పోరాటం మరువలేనిదని, ఎంతోమంది కార్యకర్తలు లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లి వచ్చారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. మహేశ్వరంలో మూడు రోజుల నుంచి జరుగుతున్న యూత్ కాంగ్రెస్ శిక్షణ శిబిరం .. ముగింపు వేడుకలకు మంగళవారం మధుయాష్కీ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులతో ఇంటరాక్ట్ అయ్యారు. వారు చెప్పిన ఇబ్బందులు, సమస్యలను విన్నారు. మధుయాష్కీ మాట్లాడుతూ.. దేశంలో మత ప్రాతిపదిక రాజకీయాలు చేస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను నిలువరించే శక్తి యూత్ కాంగ్రెస్‌కు ఉంది అన్నారు. యూత్ కాంగ్రెస్‌లో మరింతగా యువతను భాగస్వామ్యం చేయాలని, యువత సమస్యల పట్ల స్పందిస్తూ పని చేస్తూ.. వారికి కాంగ్రెస్ భావజాలాన్ని వివరించాల్సిన అవసరం ఉందన్నారు. యూత్ కాంగ్రెస్‌కు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించేందుకు తాను సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు, ఇతర పెద్దలతోనూ మాట్లాడుతానన్నారు. పొలిటికల్ అఫైర్స్ కమిటీ లోనూ యూత్ కాంగ్రెస్కు ఇవ్వాల్సిన ప్రాధాన్యతపై చర్చిస్తానన్నారు. బీఆర్ఎస్ పాలనపై పోరాటంలో ఎంతోమంది కేసులు ఎదుర్కొంటున్నారని.. వాళ్లందరికీ టిపిసిసి లీగల్ సెల్ ద్వారా న్యాయ సహాయం అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. జిల్లాలో వారీగా ఎవరెవరుపై కేసులు ఉన్నాయో లిస్టు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాలలో, కాంట్రాక్టర్లలో కాంగ్రెస్ కోసం కష్టపడిన వారికి అవకాశాలు కల్పించేలా సీఎంతో మాట్లాడుతానన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ రంగంలో వివిధ సాఫ్ట్వేర్ కంపెనీలు రాష్ట్రంలో నెలకొల్పబడుతున్నాయని.. యూత్ కాంగ్రెస్ నాయకులు చొరవ చూపి యూత్ కాంగ్రెస్ ప్రతినిధులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ కిందిస్థాయి నుంచి బలోపేతం చేయాలని.. సోషల్ మీడియాను, టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని యువతకు దగ్గర కావాలని సూచించా రు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేషనల్ ఇన్చార్జి సురభి దివేది, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఉన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370